VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

మద్రాసుకు శ్రీ నంబూద్రిపాద్ రాక

మద్రాసు, అక్టోబరు 7

మద్రాసులో జరుగుతున్న కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గంలో పాల్గొనడం కోసం కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు రైలులో వచ్చారు. వర్షాలమూలంగా రైలు అయిదుగంటలు ఆలస్యమైంది. కేరళనుగురించి శ్రీ నేహ్రూ పంపిన లేఖ తనకు అందిందని ఆయన పత్రికలవారితో చెప్పారు.

విశాలాంధ్ర

206118

సంపుటి 7 • విజయవాడ బుధవారం ఆశ్వయుజం 16-1880 [అక్టోబరు 8-1958] • సంచిక 199

గోమతీనదివరదలు

లక్నో, అక్టోబరు 7

యు. పి. లో గోమతీనదికి 1936 లో వచ్చిన వాటికన్నా ఎక్కువ వరదలు ఇప్పుడు వచ్చాయి. గంటకొక అంగుళం చొప్పున నీటి మట్టం పెరుగుతోంది. లక్నోజిల్లాలో పంటగ్రామాలు మునిగి పోయాయి. లక్నోలో పది పన్నెండు పేటలు జలమయమయ్యాయి.

కాంగ్రెసుపాలిత రాష్ట్రాల్లో శాంతి భద్రతలకు విఘాతం

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నిశితవిమర్శ

కేరళపట్ల కేంద్రప్రభుత్వం చూపుతున్న వివక్షకు నిరసన

మద్రాసు, అక్టోబరు 6

కాంగ్రెస్ పరిపాలిత రాష్ట్రాలలో జరుగుతున్న రాజకీయ హత్యలను గురించీ, ప్రభుత్వ పరిపాలనలోనూ, న్యాయ నిర్వహణలోనూ అధికారకాంగ్రెస్‌పక్షాలు కల్గించుకుంటున్న జోక్యం గురించీ బహుళ ప్రచారం గావించాలని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం నిర్ణయించింది.

కేంద్ర సెక్రటేరియట్ సభ్యులైన పార్టీ ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని పత్రికలవారికి వివరిస్తూ అయా రాష్ట్రాలలో కేంద్రం జోక్యం కల్గించుకోవాలనిగాని ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడానికే ఈ ఆందోళన జరపదలచామన్నారు. రాజకీయహత్యలు, పరిపాలనలో జోక్యాలు నిజంగా జరుగుతున్నది కాంగ్రెసు రాష్ట్రాలలోనేనని నిరూపించదలిచామని ఆయన పార్టీ ప్రతినిధి అన్నారు.

కేరళ పరిస్థితిపై కార్యవర్గ నివేదికను వివరిస్తూ కేంద్రప్రభుత్వం కేరళపట్ల వివక్ష చూపుతోందన్నారు.

కేరళ పరిస్థితి

కేరళ పరిస్థితిపై ఈ వేళ సమావేశంలో రాత్రిగంటలు చర్చించిన అనంతరం వారు ఈవిధంగా తెలిపారు:

"కేరళలో కేవలం వ్యక్తిగత కారణాలతో ఏదైనా హత్య జరిగి నప్పటికీ దానికి రాజకీయరంగు పులమడానికి కాంగ్రెస్ పార్టీ ఒక్కటీ ఆలస్యం చేయడంలేదు. కాని అదే కాంగ్రెస్ పరిపాలిత రాష్ట్రాలలో పెద్ద యెత్తున జరుగుతున్న రాజకీయ హత్యలగురించి కాంగ్రెస్ పక్షం నోరు మెదపడంలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గత మూడు నెలల్లో ఇరవైయొక్క రాజకీయ హత్యలు జరిగిన విషయం కేంద్ర కార్యవర్గ దృష్టికి వచ్చింది. ఇక్కడ కమ్యూనిస్టులే గాక పరస్పర స్పర్థలుగల కాంగ్రెసు మూకలకు చెందినవారు కూడా హత్యగావించబడినవారిలో వున్నారు. కర్నూలుజిల్లారాజకీయహత్యలగురించి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేబర్ కు ఒక మెమొరాండం కూడా సమర్పించారు. కాని కాంగ్రెసు పక్షం ఇంతవరకు ఏ మాత్రం నోరుమెదపలేదు."

ఆధారరహితమైన ఆరోపణలను పట్టుగొని కేరళ ప్రభుత్వంపై కేంద్రం గాలిదుమారం లేవదీస్తున్నది.

కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానం, కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ పంత్ ఇటీవల తీసుకున్న సందిగ్ధవైఖరి కేంద్ర ప్రభుత్వం చూపుతున్న పక్షపాత విధానానికి ప్రబల నిదర్శనాలు.

కేరళరాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేసే విషయమై కేంద్ర ప్రభుత్వం అవలంబించినవైఖరి కేంద్రం రాజకీయ వివక్షత చూపుతున్నదనడానికి మరింతస్పష్టమైన నిదర్శనమని కేంద్ర కార్యవర్గం అభిప్రాయపడుతోంది.

కేరళరాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు చాలా సమర్థవంతంగా పడుతున్నాయి. రాష్ట్ర మంతటా శాంతిభద్రతలు ఏనాడు వేల పాయలున్నాయి. ఈ కొద్దిపోలు ఉండటం వలనే కేరళ లోటు రాష్ట్రమైనప్పటికీ ధరలను ప్రభుత్వం అదుపులో ఉంచగల్గుతోంది. కేరళలో పండే ఆహారధాన్యాలు వారి అవసరాలలోనుంచి 50 శాతంమాత్రమే తీర్చగలుగుతాయి. 1957 జూలైవరకు సేకరించిన సమాచారం ప్రకారం 37 వేల టన్నులవరకు సరఫరా చేసి కార్యవర్గం అభిప్రాయపడుతోంది. ఆహారధాన్యాల ధరలను పరిధ్వంసకరంగా అదుపులో పెట్టగల్గినది ఒక్క కేరళ ప్రభుత్వమే అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం యివ్వడానికి బదులు కేరళను దిగులుపడం, వివక్షత చూపడంప్రారంభించింది. కేరళ రాష్ట్రం తన ఎగుమతులద్వారా విదేశీ ద్రవ్యమూలధనాన్ని సంపాదించే రాష్ట్రాలలో ఒకటి. అంతేకాదు. ఎగుమతి సుంకాలద్వారా కేంద్రానికి మంచి రాబడి చేకూర్చుతున్నది కూడా కేరళే. ఈ కారణాలచేత కూడా కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్ర ఆహారధాన్యాల అవసరాలను తగినంతగా తీర్చాలని కేంద్రకార్యవర్గం అభిప్రాయపడుతోంది.

ఉత్తర ప్రదేశ్, బెంగాల్

ఉత్తర ప్రదేశ్, బెంగాల్ రాష్ట్రాలలో ఇటీవల ఆహార సమస్యపై జరిపిన ఆందోళనా ఉద్యమాలకు కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది.

"ఈ రాష్ట్ర కమిటీలు హింసాత్మకధోరణికి దిగాయనిగాని, దూషణ ప్రచారం, నినాదాలకు దిగాయని గాని ఇంతవరకు ఎవరూ ఆక్షేపణ తెలుపలేదన్న సంగతిని కార్యవర్గం గమనించింది. కేరళలో కాంగ్రెస్ వాదుల ప్రచారానికి, ఆందోళనలకు యు. పి. బెంగాల్ రాష్ట్రాల్లో కమ్యూనిస్టులు సాగించుతున్న ఆందోళనలకు హస్తికుశాంతర భేదం ఉన్నదని దీనినిబట్టే స్పష్టమవుతుంది."

కేరళముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ పేర్కొనడం కార్యవర్గ చర్చలలో పాల్గొనే నిమిత్తం ఇక్కడికి వస్తారు. జాతీయసమితిసమావేశం 8 వ తేదీన ప్రారంభమవుతుంది. రేపు కార్యవర్గసమావేశంలో వ్యవసాయసంస్కరణల గురించి చర్చిస్తారు.

శ్రీ నంబియార్ స్థితి

మద్రాసు, అక్టోబరు 7

ఇక్కడ వారం రోజులుగా నిరాహార దీక్ష సాగిస్తున్న దక్షిణ మండల రైల్వే కార్మికసంఘపక్షాన శ్రీ ఆనందన్ నంబియార్ నిన్నరాత్రి పక్షం వర్గా, తీవ్రదగ్గులవల్లా సరిగా నిద్రపట్టక బాధపడ్డారు.

రైల్వే జనరల్ మేనేజరు కార్యాలయానికుదురుగా చిన్న పాకలో ఈయన నిరాహారదీక్ష సాగిస్తున్నారు. ఇప్పటికి శ్రీ నంబియార్ బరువులో 12 పౌన్లు తగ్గింది.

దక్షిణరైల్వే కార్మిక సంఘంవారి కోర్కెల సంగతేమంటే శ్రీ నంబియార్ దీక్షా విరమణకు తోడ్పడవలసిందని రైల్వేమంత్రి శ్రీ జగజీవనరాంకి అనే కార్మిక సంఘాలవారు మెమొరాండం పంపారు.

దక్షిణరైల్వే హెడ్‌క్వార్టర్సు ఆఫీసు సిబ్బంది అంతా నిన్న సమావేశమై నంబియార్‌పట్ల సానుభూతి చూపుతూ, కార్మికసంఘం కోర్కెలను బలపరుస్తూ తీర్మానం చేశారు.

విజయవాడలో దుకాణదార్ల హర్తాళ్

విజయవాడ, అక్టోబరు 7

ఆంధ్ర రైస్‌మిల్లర్ల సంఘంవారి విజ్ఞప్తిని పురస్కరించుకొని నేడు విజయవాడలోని అన్నిరకాల దుకాణదార్లు హర్తాళ్ చేశారు.

కేంద్రప్రభుత్వం బియ్యం ధాన్యం స్వాధీనపరచుకొంటున్నందుకు నిరసనగా వారీ హర్తాళ్ చేశారు. ఆంధ్రలోని మొత్తం 900 ధాన్యం మిల్లులలోనూ చాలా మిల్లులను సెప్టెంబరు 30 నుంచీ మూసివేశారు.

ఇక్కడ మకాంతేసిన కేంద్ర ఆహారశాఖ జాయింటు డైరెక్టరు బియ్యం స్వాధీనం చేసుకొంటామని సెప్టెంబరు 16 న నోటీసు జారీచేశారు. మిగుతాప్రాంతాలైన ఉభయగోదావరులు కృష్ణా, గుంటూరుజిల్లాల్లో 300 మిల్లులకు ఆయన ఈ నోటీసులు జారీచేశారు. దీనికి నిరసనగా మిల్లుల వారు ఆందోళన మొదలుపెట్టారు.

శ్రీ పాటిల్‌తో ఆంధ్ర తంతి తపాలా ఉద్యోగుల చర్చలు

25 కోర్కెలతో మెమొరాండం సమర్పణ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, అక్టోబరు 7

కేంద్ర రహదారులమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు ఆంధ్రప్రదేశ్ తంతి తపాలా ఉద్యోగుల సంఘం ప్రతినిధులను కలుసుకొని రెండుస్నర గంటలసేపు చర్చలు జరిపారు.

తంతి తపాలా ఉద్యోగుల సంఘం వారు 25 అంశాలతో ఒక కోర్కెల పత్రాన్ని ఆయనకు సమర్పించారు.

శ్రీ పాటిల్ అందులో పేర్కొన్న అన్ని అంశాలకు జవాబిచ్చారు.

ఉద్యోగులు ప్రదర్శనలు చేయరాదనీ, బహిరంగసభలు పెట్టరాదనీ వున్న నిబంధనను రద్దుచేయాలన్న కోర్కెను ఆయన ప్రస్తావించి, ఉద్యోగులు తమ సమస్యల విషయంలో ప్రదర్శనలు, బహిరంగసభలు జరపడాన్ని కట్టి ఆక్షేపణలేదనీ, కాగా ఇతర శాఖల వారి కోర్కెలను బలపరుస్తూ సమ్మెలూ, సమావేశాలూ, ప్రదర్శనలూ జరపడంమాత్రం నిషిద్ధమనీ చెప్పారు.

ఇప్పుడిస్తున్న కాంట్రాక్టు సహాయం అయిదు రూపాయలూ 1957 జూలై 1 న నిర్ణయించారనీ అప్పటికి ఇప్పటికీ జీవనవ్యయం పెరిగింది కాబట్టి యీ కాంట్రాక్టు సహాయాన్ని పెంచాలనీ ఉద్యోగులకోరారు. కేంద్రప్రభుత్వశాలసంఘంవారి విధానాన్నలరావడానికి ఇంకా ఆర్నెల్లు పట్టేటట్టుంది. కాబట్టి ఈ కాంట్రాక్టు సహాయం అవసరమని వారుచెప్పారు.

దానికి మంత్రిగారు సమాధానం ఇస్తూ, కాంట్రాక్టు సహాయాన్ని పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పారు. కేంద్ర వేతనాలసంఘం వారి నివేదిక వెలువడ్డం, ఆలస్యం అవుతోందికనుక యీలోగా కాంట్రాక్టు సహాయం ఇవ్వాలని వారు కోరినందుకు ప్రభుత్వం ఎంతవరకు సానుభూతి చూపించగలదనే విషయాన్ని ఆలోచిస్తుందని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమస్యను ప్రభుత్వం ఎంతవరకు గుర్తించాలని ఉద్యోగుల ప్రతినిధులు కోరగా, ప్రభుత్వం ఇప్పటికే దాన్ని ఒకవిధంగా గుర్తించిందనీ, తను వారి సమావేశాలకు హాజరై చర్చలు జరిపాననీ శ్రీ పాటిల్ చెప్పారు. కాగా లాంఛన ప్రాయమైన గుర్తింపును గురించి మంత్రివర్గం నిర్ణయించవలసి వుంటుందన్నారు.

తంతి తపాలా బోర్డు

త్వరలో అంటే అక్టోబరులో తంతి తపాలా బోర్డును ఏర్పరుస్తామనీ, అప్పుడన్ని సమస్యలను త్వరత్వరగా పరిష్కరించడానికి వీలవుతుందనీ ఆయన అన్నారు. ఈ బోర్డు కూడా రైల్వే బోర్డు పంపిణీలోనే వుండి స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్నారు.

ఇంతవరకు పోస్టాఫీసుల పొదుపుపథకం వల్లనూ సౌకర్యాలను హెడ్ సర్కిళ్ళు మూడ్డానికి వీలుండేదికాదు. ఇటువైపున వాటివిషయంలో తగు ఖర్చును మంజూరుచేసే అధికారం ఈ హెడ్ సర్కిల్లకిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఆఫీసు భవనాలు, సిబ్బందిభవనాల నిర్మాణాన్ని ప్రస్తావించి లోగడ వీటికి డబ్బులు సేకరించేటప్పుడు ఉద్యోగులు సలహా తీసుకోకపోవడంవల్ల కీడు కలిగిందనీ, ఇక ముందుకూడా అలాగే చేస్తామనీ ఆయన అన్నారు.

సిబ్బందికి ఖాదీ దుస్తులు యిచ్చే విషయాన్ని ప్రస్తావించి, ప్రభుత్వం ఖాదీ బాధ్యతపట్టినా కనీసం చవకబారు మాత్రం దాన్ని పట్టుకొని పాకులాడబోమనీ చెప్పారు. లోగడ జారీచేసిన దుస్తులిస్తూంటే ప్రస్తుతం కొందరే ఇస్తున్నామన్నారు.

ఉద్యోగుల వాడకపు దుస్తులకాలాలని కోరుతున్నారు.

తంతి తపాలా శాఖలో వున్న సుమారు మూడువేల లక్షలమంది లోనూ ఎక్స్‌ట్రా డిపార్టుమెంటు సిబ్బంది లక్ష వరకుంటారు. వారి పని పరిస్థితులనుగురించి విచారణకమిటీని వేశామని శ్రీపాటిల్ చెప్పారు. ఈ కమిటీవారు తమ నివేదికనుసమర్పించారనీ, త్వరలోనే దానిపై చర్య తీసుకొంటామనీ ఆయన అన్నారు.

సెలవులోనున్న పోస్టుమాన్, పార్టుటైమ్ పని చేసినవారికి సెలవుకాని, అదనపు జీతంకాని ఇవ్వడంలేదని చెప్పగా, మంత్రిగారు అశ్చర్యపోయారు. అలాంటి లోపంవుంటే వెంటనే తొలగించాలని ఆయన చెప్పారు.

ఈ చర్చలలో నొక్కి వక్కాణించి నుంచి తొమ్మిదిమంది కార్యదర్శులు, ఏడుగురుకార్మికశాఖ అధ్యక్షులైన శ్రీ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. వీరేకాక మరో తొమ్మిదిమందికూడా చర్చలలో పాల్గొన్నారు.

తంతి తపాలాశాఖ డిప్యూటీ డైరెక్టరు జనరల్ శ్రీరామకృష్ణన్, హైదరాబాదు సర్కిల్ డైరెక్టరు శ్రీ వి. యస్. రావు మున్నగు అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు ఏర్పర్చిన ప్రభుత్వాన్ని బలపర్చి తీరాలి

ప్రజాస్వామ్యం మనుగడకు అదే జీవగర్ర అని శ్రీ అనంతశయనం అయ్యంగారి ప్రకటన

కలకత్తా, అక్టోబరు 6

ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకొని ప్రభుత్వంలోకి పంపినప్పుడు ఆప్రభుత్వం ఏ పార్టీవారైనా దాన్ని బలపరచవలసిన విధి ప్రజలది. ప్రజాస్వామ్యంలో అట్టి ప్రభుత్వానికి అవరోధం ఏర్పడరాదు. అలా ఏర్పడితే దేశాభివృద్ధి కుంటుపడుతుంది. అని లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు కలకత్తా యూనివర్సిటీ విద్యార్థుల సభలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని గురించి ప్రసంగిస్తూ చెప్పారు.

దేశంలో పార్టీల సంఖ్య మరీ ఎక్కువగా వుండరాదు. బలమైన ప్రతిపక్షం వుండడం చాలా అవసరం. కాని దానివిధానం కార్యక్రమమూ నిర్మాణాత్మకంగా వుండాలేగాని విధ్వంసాత్మకంగా వుండరాదు. బలమైన ప్రతిపక్షంలేనిదే ప్రజాస్వామ్యం చక్కగా పనిచేయజాలదు.

ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టాలంటే అధికారం కేంద్రీకృతమైగ్రామాలకు దఖలుపడాలి. సమాఖ్యవ్యవస్థను ఏర్పరచిన ప్రభుత్వంలో స్థానికసంస్థలలో ఎన్నికైన ప్రతినిధులతో ఒక చిన్న శాసనసభలాంటి సంస్థ వుండాలి. దానికి కట్టుబడి అధికారిక సంస్థలు వుంటాయి. అతనికి స్థానికసంస్థలు సహకారులుగా వుంటారు.

ఇలాంటివన్ని కార్యదర్శులను ఏర్పరచి నప్పుడు స్థానిక ఇబ్బందులు కిర్యాదులు అనేకం సమసిపోతాయి. దిగువసభల్లోకి "స్వతంత్రులు" చేరడం మంచిదికాదు. వారిస్థానం ఎప్పుడు ఎగువసభల్లోనే.

మతతత్వాన్ని చేబట్టిన రాజకీయ పార్టీలకు దేశంలో స్థానం వుండరాదు. అని శ్రీ అయ్యంగారు చెప్పారు.

రామాయణంలో పిడకల వేట

బనారస్ శాస్త్రాలయం, అక్టోబరు 6

బనారస్ మహాసభలో ఈవేళ ప్రసంగ వ్యవహారాలపై సాధారణ చర్చ తిరిగిప్రారంభం కాబోయే సమయంలో చిన్నసందడిగోళం జరిగింది.

తేటికి తొలి ఉపన్యాసకుడు దేశపాల్ ప్రతినిధి లేచి ఉపన్యాసపేటికవద్దకు బయలుదేరారు. పరిస్థితి అదేసమయానికి ప్రేక్షకుల స్థానంలో కూడా ఒకరు లేచి ఇలాగా అరవడం మొదలెట్టారు. ఆ గలభాలో అతి చేరువన్నదీ ఎవరికీ వినబడలేదు. కాని "నా కుటుంబం - నా కుటుంబం" అన్న మాటలను విన్నామని ప్రక్కన కూర్చున్నవారన్నారు. ఇంతలోకే, బనారస్ రక్షకభటులు వచ్చి అతనిని బయటికి తీసుకుపోయారు.

ఆ తరువాత దేశపాల్ ప్రతినిధి తన ప్రసంగం సాగించారు.

శ్రీ నంబూద్రిపాద్ రాక

మద్రాసు, అక్టోబరు 7

మద్రాసులో జరుగుతున్న కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గంలో పాల్గొనడం కోసం కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు రైలులో వచ్చారు. వర్షాలమూలంగా రైలు అయిదుగంటలు ఆలస్యమైంది. కేరళనుగురించి శ్రీ నేహ్రూ పంపిన లేఖ తనకు అందిందని ఆయన పత్రికలవారితో చెప్పారు.

చాంగ్ నావలకు కాపలా నిలిపివేత

అమెరికా ప్రభుత్వ నిర్ణయం

వాషింగ్టన్, అక్టోబరు 6

క్విమోయ్ ద్వీప సముదాయానికి సరకులను చేరవేసే కొమింటాంగు నావలకు అమెరికా యుద్ధనావలను కాపలా పంపడం మానివేయాలని అమెరికా ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు ఈవేళ రాత్రి ఇక్కడ అధికారవర్గాలవారు తెలిపారు.

కొమింటాంగు నున్నయి నావలకు అమెరికా యుద్ధనావలు కాపలా ఉండకుండా ఉన్నట్లయితే క్విమోయ్ ద్వీపంపై వారంరోజుల పాటు కాల్పులను ఆపివేస్తామని చైనాప్రభుత్వం ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే. ఈ ప్రకటన విషయమై కొమింటాంగువారితో సంప్రతించిన మీదటే అమెరికా ప్రభుత్వం ప్రస్తుతనిర్ణయం చేసింది.

కొమింటాంగు నావలకు కాపలా పని పాడిగ్గా అమెరికా నౌకాదళానికి, ఇక కాపలా తొలగించడన్న ఉత్తరువులు పంపుతున్నారు.

కొమింటాంగు నున్నయి నావల విషయంలో ఇక ముందు అనుసరించవలసిన విధానాన్ని, ఈవారంరోజుల అనంతరం ఏర్పడే పరిస్థితులను బట్టి నిర్ణయించుకుంటామని అమెరికా అధికారులు తెలిపారు.

తైవాన్‌లో కలవరం

తైవాన్ జలసంధిలో ప్రస్తుతం ఉత్పన్నమైన సమస్య విషయంలో పైకంగానూ, రాజకీయంగానూ రాజీపడేలా అమెరికాప్రభుత్వం ఇకపై ఒత్తిడి తేకలదని తైవాన్‌లో కొమింటాంగుమద్దతుదారులు కంగారుపడుతున్నట్లు పైనుండి వార్తలు చేరుతున్నాయి.

పైలోని అమెరికా రాయబారి, నౌకాదళాధిపతి ఈవేళ చాంగ్ మూతా మంత్రులతో రహస్యసంభాషణలు జరిపారు.

"పెనుతుపానుకు ముందు ప్రశాంతత" అని చాంగ్ మూతావారు చైనా కాల్పుల నిలిపివేతను గురించి వ్యాఖ్యానించారు. ఇలాంటివి రకరకాలవి కొత్త కాదన్నారు.

"సమ్మడిశత్రువు అమెరికా"

వారంరోజులపాటు కాల్పులను నిలిపివేస్తూ చైనా రక్షణశాఖ మంత్రి పెంగ్ తె హువాయ్ చేసిన ప్రకటనలో, తైవాన్ ప్రజాసామాన్యానికి ఒక విజ్ఞప్తినికూడా పొందుపరిచారు. చైనా ప్రజలకూ, తైవాన్ వాసులకూ అమెరికా సామ్రాజ్యవాదులు ఉమ్మడి శత్రువులనీ, వారి ఆటలను అరికట్టి తైవాన్ విముక్తికి తోడ్పడాలనీ విజ్ఞప్తి చేశారు.

తైవాన్ వారికీ, అమెరికా వారికీ మధ్య చిచ్చుపెట్టాలనీ, 'స్వేచ్ఛాప్రపంచానికి నాయకత్వం వహిస్తున్న అమెరికాను, పసిఫిక్‌రంగంనుండి తరిమికొట్టాలనే చైనా వారు ఈ విజ్ఞప్తి చేశారనీ చాంగ్ మూతా అధికారుల వ్యాఖ్యానం.

చైనావారు అమాంతంగా శాంతి కాముకులయిపోయారని అమెరికా వారు అపోహలు పెట్టుకోకూడదంటూ చాంగ్ మూతా "విదేశాంగ మంత్రి" డాక్టర్ చెన్ అమెరికా ప్రభుత్వానికి సలహా యిచ్చారు.

చైనా కాల్పులు ఆగినా కూడా అమెరికా కవ్వింపు చర్యలు

హాంకాంగ్, అక్టోబరు 9

క్విమోయ్ ద్వీపానికి కాల్పులను చైనావారు నిలిపివేసినప్పటికీ అమెరికా నావలూ, విమానాలూ చైనా సరిహద్దులను అతిక్రమించడం మానలేదని చైనా విదేశాంగశాఖ ప్రతినిధి నేడుపత్రికాగోష్ఠిలో తెలిపారని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది. ఈ విషయమై మరొకసారి చైనా ప్రభుత్వము అమెరికాకు తీవ్ర హెచ్చరిక అందజేసిందన్నారు.

ఈ వేళ ఉదయం ఎనిమిది అమెరికా యుద్ధనావలు ఫ్యుకీన్ ప్రాంతములో సముద్ర సరిహద్దులను అతిక్రమించాయని ఆ ఉద్యోగి వివరించారు. అదే సమయంలో అమెరికా యుద్ధ విమానాలు పదమూడు సార్లు ఆప్రాంతంపై ఎగిరాయని తెలిపారు.

అమెరికా యుద్ధనావలను తోడు తీసుకువెళ్లకుండా ఉంటే క్విమోయ్‌కి కొమింటాంగు నున్నయి నావలను వారం రోజులపాటు చేరనిస్తామని, దేవశారణ్య దృష్టితోనే ఈ వారం రోజులూ కాల్పులను నిలిపివేస్తున్నామనీ చైనా రక్షణశాఖ మంత్రి చేసిన ప్రకటనసంగతిగురించి కూడా ఈ ఉద్యోగి ప్రస్తావించారు.

ఈ ప్రకటన సమయంలో చైనా కోస్తా ఫిరంగులు క్విమోయ్ ద్వీపవాసులను వెంటనే నిలిపివేశాయనీ, కాని అమెరికా యుద్ధనావలూ, విమానాలూ తమ కవ్వింపు చర్యలను మాత్రం మానలేదని చైనా విదేశాంగశాఖ ఉద్యోగి వివరించారు. ఈ రంగంలో నిరంతరం ఉద్రిక్తతను కలిగించడమే అమెరికా ప్రభుత్వపు అసలు ఉద్దేశమేనందుకు యిది మరొక నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ స్కూళ్ళలో ఏడవ తరగతి వరకూ ఉచిత విద్యను ప్రవేశపెట్టే విషయమై పంజాబు ప్రభుత్వం ఆలోచిస్తోంది.

మద్రాసులో కుంభవృష్టి

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, అక్టోబరు 7

మద్రాసులో నిన్న పొద్దుగ్రుంకు నుంచీ తడుపుతూనే వుంది. కుండపోతవర్షం ప్రారంభమైంది. బంగాళాఖాతంలో ఆగ్నేయదిశగా వాయుగుండం ఏర్పడింది.

నిన్న ఉదయంనుంచి నేడు ఉదయంలోగా పన్నెండు డిక్కల వానకురిసినట్లు మీనంబాక్కం వాతావరణ పరిశోధన శాలవారు తెల్పుతున్నారు.

నాగపూర్ నుంచి మద్రాసుకు రావలసిన విమానం ఇక్కడ వాతావరణం సరిగాలేనందున మీనంబాక్కం విమానాశ్రయానికి వచ్చి కూడా వెనక్కి తిరిగి పోయింది. ఆ విమానం హైదరాబాదులో ఆగిపోయింది. మోటారుగజిలైనులో రైళ్ళన్నీ అయిదారు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

ఈ వాయుగుండం ఇంకా లోతవుతుందనీ దాని ఫలితంగా మద్రాసు కోస్తాలోను దక్షిణాదిని ముమ్మరంగా వర్షాలు పడతాయనీ వాతావరణ శాస్త్రజ్ఞులంటున్నారు.

ప్రపంచబ్యాంకు రుణాలు

సగభాగం అమెరికాలో వినియోగిస్తున్న చైనా

న్యూఢిల్లీ, అక్టోబరు 6

వివిధ దేశాలకు ప్రపంచబ్యాంకు చేస్తున్న రుణసహాయంలో ఎక్కువ భాగం అమెరికాలోనే ఖర్చవుతున్నదని ప్రపంచబ్యాంకు వార్షిక నివేదికలో వెల్లడయింది.

ఇప్పటికి ప్రపంచబ్యాంకు మొత్తం 287 కోట్ల 70 లక్షల డాలర్లు అప్పును వివిధ దేశాలకు మంజూరు చేసింది. అందులో 56½ శాతం సొమ్మును (134 కోట్ల 21 లక్షల డాలర్లు) అమెరికా నుండి తిండి పదార్థాలు, యంత్రాలు దిగుమతి చేసుకోవటానికి వివిధదేశాలు వినియోగించుకొన్నాయి.

ప్రపంచ బ్యాంకు ఋణ సహాయంలో సుమారు 12½ శాతం బ్రిటన్‌లోనూ, 8½ శాతం పశ్చిమ జర్మనీలోనూ వినియోగించబడ్డాయి.

ఆఫ్గన్ - రష్యా సత్సంబంధాలు

వొరోషిలోవ్ చర్చల అనంతరం సమిష్టి ప్రకటన

మాస్కో, అక్టోబరు 7

ఆఫ్గనిస్తాన్‌లో తన కార్యక్రమం పూర్తి చేసుకొని సోవియట్ అధ్యక్షులు వొరోషిలోవ్ నేడు మాస్కో తిరిగి వచ్చారు.

ఆఫ్గన్‌రాజు జహీర్‌షా అతిథిగా వొరోషిలోవ్ ఆ దేశం కాబుల్ నగరానికి పర్యటించివచ్చారని 'టాస్' తెలిపింది. అక్కడ ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య సంభాషణలు జరిగాయనీ, ఉభయదేశాలమధ్య సత్సంబంధాలనూ, శాంతిభద్రతలకు తోడుపడేలా సహకారంగల్గ చేయగల సన్నిహితాలను ఈసమిష్టిప్రకటనలో పేర్కొన్నారు.

విశాలాంధ్ర

బుధవారం 8-10-58
శకమాన అశ్వయుజం 16-1880

హెచ్చరిక అవసరం

ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, అంతర్జాతీయ పెట్టుబడి కార్పొరేషన్ ఈ మూడు సంస్థల సాంవత్సరిక సమావేశాలు భారత రాజధాని ఢిల్లీలో ప్రారంభమైనవి. పెట్టుబడిదారీ ప్రపంచానికి చెందిన 65 దేశాలనుండి సుమారు వేయిమందిబ్యాంకర్లు, వర్తకవాణిజ్య నిపుణులు ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం చైనా, తూర్పు యూరపు దేశాలు పెట్టుబడిదారీ ఆర్థికవిధానంనుండి బైటపడి సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను చేబట్టాయి. మిగిలిన పెట్టుబడిదారీ ప్రపంచం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నది. ఈ సంక్షోభంనుండి పెట్టుబడిదారీ వ్యవస్థను పునరుద్ధరించడానికి అమెరికా ఆధ్వర్యాన పైమాటు వాణిజ్య సంస్థలు స్థాపించబడ్డాయి.

ఈ సమావేశాలకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని నెహ్రూ, పారిశ్రామికంగా వెనుకబడిన ఆసియా దేశాలకు, పాశ్చాత్యరాజ్యాలు సహాయం చేయాలని కోరారు. కొన్ని చారిత్రక కారణాలవలన గత రెండు, మూడు శతాబ్దాలలో అభివృద్ధి మందగించిన ఆసియా దేశాలు, పునర్నిర్మాణ దీక్షతో నేడు ముందుకు సాగుతున్నాయన్నారు.

ప్రధాని నెహ్రూ చెప్పినది వాస్తవమే. కాని అమెరికా ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న ఈ ప్రపంచ సంస్థలనుండి హెచ్చు మొత్తాలను, వారు విధించిన మరతులకు తలవొగ్గి స్వీకరించటం దేశ పునర్నిర్మాణానికి తోడ్పడుతుందా అనేదే ప్రశ్న? అలా తోడ్పడదనీ, పైపెచ్చు, అట్టి సహాయం స్వతంత్ర ఆర్థికాభివృద్ధికి ఆటంకమని మన అనుభవమే స్పష్టం చేస్తున్నది.

1949 నుండి నేటివరకు ప్రపంచబ్యాంకు భారతదేశానికి సుమారు 285 కోట్ల రూపాయలు అప్పుగా యిచ్చింది. ఈ అప్పులో మనం ఇంతవరకు దాదాపు 27 కోట్లు మాత్రమే తిరిగి చెల్లించాము. ఇంకా 258 కోట్లు చెల్లించవలసియున్నది.

ఒక్క 1957-58 సంవత్సరంలోనే భారతదేశం ప్రపంచ బ్యాంకునుండి 83 కోట్ల రూపాయల అప్పును ఏడు దఫాలుగా తీసుకున్నది.

ఇంత హెచ్చు ధనం మనకు అప్పుగా లభించిందన్నమాటే గాని, దానిని ఉపయోగించుకునే విషయంలో మనకు స్వేచ్ఛ లేకపోయింది. ఋణదాతలు నిర్దేశించిన ప్రాజెక్టులకుమాత్రమే దానిని వినియోగించాలని అందు కవసరమైన యంత్రసామగ్రిని వారి దేశాలలోనే, వారు విధించిన ధరలకే కొనాలనీ మరతులు విధించారు. దేశ పారిశ్రామికాభివృద్ధికంటె వ్యవసాయ ప్రాజెక్టులకే ఎక్కువ ఖర్చు చేయాలని ప్రపంచ బ్యాంకు నిర్దేశించింది.

ఇట్టి విధానం నష్టకరమని గుర్తించే ద్వితీయ ప్రణాళికలో భారత ప్రభుత్వం భారీ పరిశ్రమల అభివృద్ధి అవసరమని స్పష్టంచేసింది. సోషలిస్టుదేశాల సహాయంకూడా తీసుకోవాలని నిశ్చయించింది.

కాని ఇటీవల భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి అమెరికావెళ్ళి జరిపిన చర్చలు, ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న సమావేశాలు, భారతప్రభుత్వ విధానాలలో కొన్ని ప్రమాదకరధోరణులు ప్రవేశించినట్లు వెల్లడి చేస్తున్నాయి.

మొరార్జీ అమెరికాలో జరిపిన చర్చల ఫలితంగా, అమెరికా, బ్రిటన్, కెనడా, పశ్చిమ జర్మనీ, జపాన్ దేశాలు, ప్రపంచబ్యాంకు కలిసి, మొత్తం 560 కోట్ల రూపాయలు మనకు అప్పు ఇవ్వడానికి అంగీకరించినట్లు వార్తలు. జపాను మరొక 4 కోట్ల 76 లక్షలు అప్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదని జపాను ఆర్థికమంత్రి ఇటీవల కలకత్తాలో ప్రకటించారు.

ఏ మరతులకు లోబడి ఈ ఋణాలను ప్రపంచబ్యాంకు, ఇతర పెట్టుబడిదారీ దేశాలు ఇస్తున్నాయో మాత్రం ప్రభుత్వం ప్రకటించలేదు. కాని, స్టేట్సుమన్, హిందూస్తాన్ టైమ్సువంటి పత్రికలలో ఇటీవల వెలువడిన వార్తల ననుసరించి ఈ అప్పులలో హెచ్చు భాగం అవే దేశాలకు మనమివ్వవలసిన పాతబాకీలుతీర్చేందుకు, ఆ దేశాలనుండి దిగుమతి చేసుకొనే సరుకుల వెల చెల్లించేందుకు కేటాయించబడినట్లు తెలుస్తున్నది. ఈ మరతులకు లోబడి ఋణాలను స్వీకరించడంవల్ల మనకు లాభంకన్నా నష్టమే హెచ్చు.

ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న సమావేశాలకు సంబంధించిన కొన్ని వివరాలుకూడా ఆందోళనకరంగా ఉన్నాయి.

ఈ సమావేశాలకు హాజరౌతున్న వేయిమంది ప్రతినిధులలో 200 మంది మాత్రమే ఆయా సంస్థల ప్రతినిధులు. మిగతా వారందరూ ప్రైవేటు పెట్టుబడిదారులు. వీరు ఈసమావేశాలలో భారతీయ పెట్టుబడిదారులతో చర్చలు జరిపి, ప్రైవేటు రంగానికి అప్పులు ఇచ్చే విషయమై లావాదేవీలు ఏర్పరచుకొంటారని నిస్సందేహంగా చెప్పవచ్చు. విదేశీ పెట్టుబడులకు బాహాటంగా తలుపులు తెరవాలని భారత ప్రభుత్వం నిశ్చయించిందా అని అనిపిస్తున్నది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ జాకబ్‌సన్ చేస్తున్న ప్రకటనలు మరింత ఆశ్చర్యకరంగా ఉన్నాయి.

ఢిల్లీలో ఒక పత్రికా విలేఖరితో మాట్లాడుతూ, 'యుద్ధభయం ఉంటేనే ఆర్థిక సుస్థిరత' ఉంటుందిఅని ఆయన అన్నారు. ఏదో ఒక మూల యుద్ధాన్ని రెచ్చగొట్టి, సైనిక సామగ్రిని అదేపనిగా ఉత్పత్తి చేస్తూ ఆర్థిక సంక్షోభాన్ని వాయిదా వేయడం నేటి అమెరికా విధానం. అట్టి సామ్రాజ్యవాద విధానానికి ప్రతినిధి జాకబ్‌సన్ అని పైవాక్యాలే నిరూపిస్తున్నాయి.

అంతర్జాతీయ ద్రవ్యనిధి పదమూడవ వార్షిక నివేదికలో జాకబ్‌సన్, పెట్టుబడిదారీ ప్రపంచమంతటా ఆర్థికసంక్షోభ ఛాయలు అనీముకొంటున్నాయని అంగీకరించారు. పశ్చిమ జర్మనీ వంటి పెట్టుబడిదారీ దేశాల ముడిసరుకులను ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకోవడం ద్వారానే ఆర్థిక సంక్షోభాన్ని తాత్కాలికంగానైనా నివారించుకున్నాయనికూడా అన్నారు.

అయితే భారతదేశంలాంటి బహుళదేశాలు, మారకపు ఇబ్బందులు గలదేశాలు, ఆర్థిక విస్తరణ కార్యక్రమాలకు పూనుకో కూడదని సలహా ఇస్తున్నారు.

ఈ సూచనలను భారతదేశం ఏ పరిస్థితులలోనూ అంగీకరించరాదు.

భారతదేశం తలపెట్టిన ద్వితీయ ప్రణాళికా లక్ష్యాలను తప్పించాలని, ప్రభుత్వ రంగానికే కేటాయించిన పరిశ్రమలను కూడా ప్రైవేటు రంగానికే వదలివేయాలని అమెరికన్ పెట్టుబడిదారులు మొదటినుండి సూచిస్తున్నారు. కొన్ని పారిశ్రామిక పథకాలను వదలివేయాలని కూడా వారు ఒత్తిడి చేస్తున్నారు.

అమెరికాలో మొరార్జీ జరిపిన చర్చలతో ప్రారంభమైన ఈ ఒత్తిడి, ప్రస్తుతం జరుగుతున్న ఢిల్లీ సమావేశాలలో మరింత హెచ్చుభాగల సూచనలున్నాయి. ఇందుకు భారత ప్రభుత్వం క్రమంగా లొంగుతున్నదికూడా.

భారీయంత్ర నిర్మాణ కేంద్రాన్ని, భద్రావతి ఉక్కుఫ్యాక్టరీవిస్తరణను, అస్సాం నూనెశుద్ధి కర్మాగారాన్ని - ప్రభుత్వం వదలుకున్నది. విదేశీ మారకం ఇబ్బందులు లేకుండా, మనకు లాభకరమైన మరతులతో అప్పులివ్వడానికి సిద్ధపడుతున్న సోషలిస్టు దేశాల సహాయాన్ని ఒకవైపున నిరాకరిస్తూ పెట్టుబడిదారీ దేశాల బ్యాంకర్ల దాక్షిణ్యానికి ప్రభుత్వంఅర్రులు చాస్తున్నది. ఈ ధోరణి దేశ స్వతంత్ర ఆర్థికాభివృద్ధికే అత్యంత ప్రమాదకరం.

కనుక దేశ పునర్నిర్మాణాన్ని కాంక్షించే ప్రతి భారతీయుడు ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచబ్యాంకర్ల సమావేశాన్ని, వారి నిర్ణయాలను అతి జాగ్రత్తతో, విచక్షణతో పరిశీలించటం అవసరం.

సోవియట్ విదేశవ్యాపారంలో అపారమైన అభివృద్ధి

అమెరికన్ డెమోక్రటిక్ పార్టీ నాయకుడు స్టీవెన్సన్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 6

సోవియట్ యూనియన్‌కు విదేశాలతో గల వ్యాపారం ఇటీవల కాలంలో అపారంగా అభివృద్ధి చెందినదనీ, వెనుకబడిన దేశాల అభివృద్ధికి సోవియట్ యూనియన్ ఉదారంగా సహాయపడుతున్నదని అమెరికన్ డెమోక్రటిక్ పార్టీ నాయకుడు అడిలైస్ స్టీవెన్సన్ "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రికలో వ్యాసం వ్రాస్తూ వివరించారు.

ఆ వ్యాసంలో ఆయన ఈ క్రింది అంశాలను తెలిపారు:

క్రిందటి సంవత్సరం సోవియట్ వ్యాపారం రూబు ఉన్నతస్థాయిని అందుకొన్నది. 8000,000,000 డాలర్లకు పైగా సోవియట్ విదేశవర్తకం పెరిగిందని సోవియట్ ఉపప్రధాని అనాస్తాస్ మికోయాన్ నాతో అన్నారు.

ఉత్పత్తిలాగానే కాస్త్రీయ వ్యాపారాలుకూడా సోవియట్ దేశంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహింపబడతాయి. అందువలన ప్రయివేటు వ్యాపారంలో వలె ఖర్చులనుబట్టి ధరలు నిర్ణయించవలసిరావటంలేదు. అందువలన కమ్యూనిస్టు దేశాల్లో వ్యాపారం ఇటు రాజకీయ లక్ష్యాలనూ, అటు ఆర్థిక లక్ష్యాలను కూడా సాధించుకలిగే స్థితిలో వుండగలదు. ఇతర దేశాలకు చక్కటి పండే వస్తువులనుకూడా రష్యా తీసుకొనగలదు. ఉదాహరణకు బస్ లాండ్ చేపలు, సింహళం రబ్బరు, ఉరుగ్వే వున్ని వగైరాలు.

వ్యాపారం బాగా పెరగడంవలనా సహాయ కార్యక్రమం విస్తృతమైనందునా సోవియట్ యూనియన్‌కూ అర్జెంటైనానుండి ఇండోనేషియాకూ దాదాపు 19 దేశాల్లో ఆర్థికంగా చక్కటి స్థితిలో ఏర్పడినట్లు నమ్మకంగా తెలుస్తోంది.

తక్కువ వడ్డీతో దీర్ఘ వాయిదాలపై అప్పులు

ఈరకంగా విదేశాల్లో ఆర్థికంగా సోవియట్ యూనియన్‌కు స్థావరాలు ఏర్పడటానికి ఇతర కారణాలు కూడా లేకపోలేదు. అది ఇతర దేశాలకు దీర్ఘకాలంలో తీర్చుకొనే పద్ధతిలో తక్కువ వడ్డీలతో అప్పులు పెడుతున్నది. కరన్సీ మారకం విషయంలో చక్కటి సౌకర్యాలను కలుగజేస్తున్నది. చౌక ధరలకు వస్తువులను అమ్మగలుగుతున్నది. రష్యా తనమూడు పంచవర్షపథకాలు అమ్ముకోగలుగుతున్నది. అర్జెంటైనా నుండి ఉన్ని, బ్రజిల్‌నుండి కాఫీ, చిలీనుండి రాగి, మంచిధరలకు కొని, వాటికి బదులు మూడు గడువులు చేస్తున్నది. అల్యూమినియమ్, తగరం, ప్లాటినమ్, జింక్ సోవియట్ యూనియన్ ఎగుమతి చేయడంవలన ప్రపంచమార్కెట్టుతోనే వాటికి ధరలు తగ్గిపోయాయి.

కమ్యూనిస్టు దేశాలతో అమెరికా కున్న వ్యాపారం అత్యంత స్వల్పం. గత సంవత్సరం అమెరికా ఎగుమతుల్లో రష్యాకు వెళ్ళింది అరశాతం కంటేకూడా తక్కువగా వుంటుంది. అమెరికాతో వ్యాపారం చేయడానికి సోవియట్ యూనియన్ చాల ఉత్సాహపడుతున్నది. అందువలన ఈ విషయమై నేను క్రుశ్చేవ్‌తోనూ, మికోయాన్‌తో సుదీర్ఘ సంభాషణలు జరిపాను.

సోవియటును తుడిచిపెట్టాలన్న వారికి ఆశాభంగం

ఆర్థిక స్వయం సమృద్ధిని గురించి సోవియట్ వైఖరి ఏమిటనని మా సంభాషణల్లో నేను మికోయాన్‌ను ప్రశ్నించాను. ఆయన చిరునవ్వుతో వ్యంగ్యధోరణిలో యిలా అన్నారు:

"ఈ ప్రపంచాన్నుండే సోవియట్ యూనియన్‌ను తుడిచిపెట్టివేయాలని ధైర్యవంతులైన మీ వైజ్ఞానికులు ఒకప్పుడు ప్రకటనలు చేశారు. అందువల్లనే పెట్టుబడిదారీ ప్రపంచంపై ఆధారపడ నవసరంలేకుండా స్వతంత్రంగా నే మేము వుండదలచాం. అయితు, పదిశాతం వస్తువులను ఇతర దేశాలపై ఆధారపడతలనివచ్చినప్పటికీ దేశ స్వాతంత్ర్యానికి ఎలాంటి భంగం వాటిల్లదు"

ఆయనింకా ఇలా అన్నారు:

మీతో వ్యాపారం చేయడానికి సిద్ధంగా వున్నాం. కొన్ని వస్తువులను మీరు మాకంటే చౌకగా తయారు చేయగలరు. అలాంటివాటిని మీవద్ద నుండి మేము కొనవచ్చు. అలా మేము మీకంటే చౌకగా ఉత్పత్తి చేయగల వస్తువులను యింకా చౌకగానూ, ఎక్కువగానూ ఉత్పత్తిచేసి మీకూ, యితర దేశాలవారికి అందించడానికి కృషిచేయగలం

కలప, కాగితం ఇంకా మరికొన్ని వస్తువులను తాము అమెరికాకుకూడా అమ్మగలమని మికోయాన్ నాతో చెప్పారు. అకస్మాత్తుగా యూరప్‌కూ అమెరికాతో పోటీగా మారినా, ఖనిజాలను అమ్మగలస్థితిలో తామున్నామని ఆయన చెప్పారు.

అమ్మకం రేట్లలో పోటీ

ఇటీవల రష్యా బొగ్గు చమురుగా గా తగరం, జింకు, అల్యూమినియమ్‌లను కూడా పోటీరేట్లకు ఇతరులకు అమ్మగలుగుతున్నది. ఇదేమైనా ఆర్థికయుద్ధమా అని నేను మికోయాన్‌ను ప్రశ్నించాను. దేశ భవిష్యత్తులో ఏవైనా లక్ష్యాలను పెట్టుకొనియిలా చేస్తున్నారా అనికూడా నేను అడిగాను. అవేమీ లేవనీ మీకు అల్యూమినియం మిగులుపున్నదా అని సంశయాన్ని వెలిబుచ్చారు.

ఈ ప్రశ్నలకు మికోయాన్ చెప్పిన సమాధానాలు ఆసక్తిని కలిగించే విధంగా వున్నాయి.

ఆయన ఇలా అన్నారు:

మొట్టమొదట విషయం: ఇది ఆర్థికయుద్ధం కాదేకాదు. కేవలం విదేశ ద్రవ్యమారకాన్ని సంపాదించుకోవడంకోసం మేము ప్రధానంగా అల్యూమినియం ఎగుమతి చేస్తాం. ఉదాహరణకు బ్రిటన్‌నుండి కొన్ని వస్తువులకు బదులు చెల్లించేందుకు 21 వేల టన్నుల అల్యూమినియమ్‌ను బ్రిటన్‌కు సోవియట్ ఎగుమతి చేసింది

బ్రిటిష్ కరన్సీతో మాకు అవసరం లేకుండా వుండివుంటే ఆ అల్యూమినియమ్‌ను మేమే ఉపయోగించుకొనేవారం. ఎందుకంటే మా ప్రబల అవసరాలుకూడా రోజురోజుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తి పెంచిన అల్యూమినియం నంతటినీ నిల్వచేసేవారం. అదేమో చెడిపోయే వస్తువు కాదుకదా!

అత్యంత విచిత్రమైన పరిస్థితి

ఆ తరువాత మా సంభాషణలు బడుగుదేశాలకు సోవియట్ యూనియన్ చేస్తున్న సహాయంవైపుకు మళ్ళాయి.

వారు చేస్తున్న సహాయం వివరాలు చిన్న నేను ఆశ్చర్య పడ్డాను.

తక్కువ వడ్డీతో వారు ఇతర దేశాలవారికి 5000,000,000 డాలర్లను యిస్తున్నారు. 1955 నుండి వారు యితర దేశాలవారికి ఉక్కు, రోలు, సిమెంటు, పంచదార, మొదలుగాగల ఫ్యాక్టరీలను 150 వరకూ కట్టిపెట్టడానికి సిద్ధపడ్డారు అనేక దేశాలకు తమ సాంకేతిక నిపుణులను పంపించారు.

మికోయాన్‌తో నేను జరిపిన సంభాషణలనుబట్టి బడుగు దేశాలకు ఆర్థిక సహాయం చేసే విషయంలో సోవియట్ యూనియన్ ఇతర దేశాలతో పోటీ పడటానికి సిద్ధంగావున్నదని స్పష్టమైంది. ఈ విషయం మికోయాన్ చెప్పారుకూడా.

ఆశాభంగం కల్గించిన ప్రభుత్వ చర్యలు

శ్రీ గోపాలన్, శ్రీ భూపేష్ గుప్తాల నిరసన

మద్రాసు, అక్టోబరు 6

రైల్వే కార్మిక యూనియన్ కోర్కెల్ని గూర్చి దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్‌తో జరిపిన సంప్రదింపులు తరుకి ఆశాభంగం కలిగించినవాడని పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ భూపేష్ గుప్తగారలు నేడొక ప్రకటనలో తెలిపారు.

గత మేమాసంలో సైనిటార్‌లో జరిగిన రైల్వేపారిశ్రామిక కార్మిక సమావేశం పొందించిన ప్రవర్తనా నిబంధనల రూపురేఖలే జనరల్ మేనేజరుకు తెలియవని కమ్యూనిస్టు సభ్యులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతిష్టంభనకు సంబంధించి ప్రభుత్వం ఆడి పరిస్థితిని మించకుండా ప్రభుత్వమూ, రైల్వే శాఖవారూ సత్వర మే దక్షిణ రైల్వే కార్మిక యూనియన్‌కు వున్న ప్రాతినిధ్య హక్కును, ఇతర కోర్కెలను గుర్తించ వలసిందిగా శ్రీ గోపాలన్, శ్రీ భూపేష్ గుప్తలు విజ్ఞప్తి చేశారు.

ఘన పదార్థ రూపంలో పెట్రోలు

మాస్కో, అక్టోబరు 6

సోవియట్ శాస్త్ర విజ్ఞానపరిషత్తుకు చెందిన ఖనిజ ఇంధన పరిశోధనా సంస్థలో పనిచేస్తున్న ప్రొఫెసర్ బోంచ్ లోసెవ్ పెట్రోలును ఘనపదార్థంగా చేసే పద్ధతిని కనుగొన్నారు. ఈ పెట్రోలు తెల్లటి ఇటుకవలె వుంటుంది. వంట చెరకులాగ దీనిని మరుపుగా నిలవ చేయవచ్చును, రవాణాచేయవచ్చును. ఇది 100 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతకు తట్టుకోగలదు. కర్ర బొగ్గులే మరి కాలదు. కాని దీనిని నీటిలో వుంచినా యిబ్బందిలేదు. దీనిని అవసర మొచ్చినప్పుడు ద్రవంగా మార్చవచ్చును. (టాస్)

ఆర్థిక సంక్షోభాలు రావచ్చు

బాలచందన్ ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 6

బ్రిటిష్ కాలంలో ద్రవ్యపూరకం పరిస్థితి ఏర్పడినప్పుడు, అదేదేశాల్లో రిజర్వులు అడుగుపోయాయనీ, ఆర్థికసంక్షోభం చుట్టుముట్టాయనీ, అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలో వాణిజ్య నిపుణులు ప్రకటనలు చేశారు. ఆ సంస్థ డైరక్టరు పెర్రీ జాకబ్‌సన్ చూస్తూనాడు.

అయితే పరిస్థితి మరీఅధ్వాన్నంగా లేదని ఆయన అన్నారు.

జాకబ్‌సన్ ఇంకా ఇలాఅన్నారు: "ఆర్థిక సంక్షోభం కొద్ది కాలం మాత్రమే వుంటుందని అనిపిస్తున్నది. ఇటీవల ప్రపంచ మార్కెట్టులో పెద్ద అవసరాభావం కలిగిందనిచెప్పలేము.

ఆర్థిక చిక్కులతో సతమతమవుతున్న దేశాలకు సహాయ సహకారాలను అందజేయటానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి యికముందుకూడా కృషి చేస్తుంది" అని ఆయన అన్నారు.

వివిధ దేశాల్లోని ఆర్థికసంక్షోభాలనుగురించి తెలిగి ప్రస్తావిస్తూ జాకబ్‌సన్ యిలా అన్నారు. "కష్టకాలాన్ని ఎదుర్కొటానికి మనం అంతా సిద్ధపడాలి. గతంలోవలె యిక ముందుకూడా వ్యాపార పోటీదారులు, ఆర్థిక సంక్షోభాలు రావచ్చు. అయితే మనవద్దు నిస్సహాయులు కారు; మనవ కార్యాచరణ ఆర్థిక కారణాలవల్ల పరిష్కరించలేదు స్వేచ్ఛా ప్రపంచం ఈ సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించగలదు" అని జాకబ్‌సన్ అన్నారు.

ఆ తరువాత భారతదేశం గూర్చి ప్రస్తావిస్తూ యిలా అన్నారు:

"మానవజాతి యావగాలన్నీ వికసించడంలో భారతదేశం ప్రాచీన కాలంనుండీ నిలుస్తాయి. భారతదేశ సంస్కృతి ప్రాచీనమయింది. ఈ దేశం గతంలో ప్రసిద్ధి కెక్కింది. అయితే నేటిభారతదేశంలో అనేకనూతన పరిణామాలు జరుగుతున్నాయి. "పారిశ్రామిక, వ్యవసాయరంగాల్లో నేటిభారతదేశం జాతీయపథ్ధతులను అవలంబిస్తున్నది" అని ఆయన అన్నారు.

మలయా, ట్యునీషియా, మొరాక్కో, స్పెయిన్, లిబియా దేశాల ప్రతినిధులను జాకబ్‌సన్ ఆహ్వానించారు. ఈ దేశాలు అంతర్జాతీయ ద్రవ్యనిధిలో క్రొత్తగా చేరాయి.

కడప జిల్లా పంచాయితీలు

హైద్రాబాద్, అక్టోబరు 6

కడపజిల్లాలో కొత్తగా ఎన్నికైన 28 పంచాయితీబోర్డులోనుండి సభ్యుల పదవీ స్వీకారాన్ని జిల్లా పంచాయితీ ఆఫీసరు వాయిదావేశారు. నిర్దిష్టసమయానికి ఈ పంచాయితీలకు ఎన్నికలుజరిపించడానికి వీలుపడలేదనీ ఈపని చేసినట్లు ఆయన ప్రకటించారు.

కర్నూల్లో మూడవ తరగతి మేజిస్ట్రేట్లు

హైద్రాబాద్, అక్టోబరు 6

కర్నూలు నగరానికి మూడవ తరగతి మెజిస్ట్రేట్లుగా శ్రీ ఎస్. లక్ష్మీకాంతం, శ్రీ టి. గోపాలకృష్ణదాసు, పిఠాపురం, శ్రీ రామచంద్రరావు, శ్రీ వీరన్న, కె. జానకిరెడ్డి, పి. పేరారెడ్డి లను ఆంధ్ర గవర్నరు నియమించారు

ప్రాథమిక విద్యావధకం

హైద్రాబాదు, అక్టోబరు 6

చదువుకొన్న జాబితాలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి ప్రాథమిక విద్యను ఇంకా ఎక్కువగా విస్తరించడానికి కేంద్ర విద్యాశాఖవారు ఒక పథకాన్ని తయారుచేశారు. ఈపథకం ప్రకారం మొత్తం 60 వేలమంది ఉపాధ్యాయులను నియమిస్తారు. ఇందులో 15 వేలమందిని 1958 - 60 మధ్య 25 వేలమందిని 1960 - 61 మధ్యా నియమిస్తారు.

దానికయ్యే ఖర్చును 1958-59, 1959-60, 1960-61 ఆర్థిక సంవత్సరాలకు పూర్తిగా కేంద్రమే భరిస్తుంది. 1962 మార్చి 31 తర్వాత నుంచీ ఈపథకానికయ్యే ఖర్చువచ్చాలన్నీ పూర్తిగా రాష్ట్రప్రభుత్వాలే భరించవలసివస్తుంది

ఈ పథకం విషయంలో ఆంధ్ర ప్రభుత్వం ఇలా ఒక ఉత్తర్వు జారీ చేసింది.

శాస్త్రానికి కేటాయించిన 1140 మంది ఉపాధ్యాయులలోనూ 567 మందిని ఆంధ్ర ప్రాంతం నుంచీ మిగిలిన 573 మందిని తెలంగాణా ప్రాంతంనుంచీ ఏరుకోవాలి. తెలంగాణా ప్రాంతం విద్యావిషయంలో వెనుకబడివుంది కాబట్టి ఈ ప్రాంతానికి ఎక్కువమందిఉపాధ్యాయులు అవసరం. ఉపాధ్యాయులను సమాజ విజ్ఞాన కేంద్రాలలో నియోగిస్తారు.

క్రొయినింగుపొందనివారికి క్రొయినింగు నిమిత్తం రెండు నెలలకాలానికు 10 రూపాయల చొప్పున ఇస్తారు. ఈ 1140 మంది ఉపాధ్యాయులపనిని పర్యవేక్షించడంకోసం 22 మంది డిప్యూటీ స్కూళ్ల ఇన్‌స్పెక్టర్లను నియమిస్తారు. (పి. పి.)

ఖమ్మం ఎన్నిక వివాదం

హైకోర్టులో కొట్టివేత

హైద్రాబాదు, అక్టోబరు 6

ఖమ్మం నియోజకవర్గంనుంచి ఆంధ్ర శాసనసభకు ఎన్నికైన శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ఎన్నిక చెల్లనేరదని శ్రీ బి. కృష్ణమ్యగారు పెట్టిన పిటిషన్ను హైకోర్టులో కొట్టివేశారు. లక్ష్మీకాంతమ్మగారి ఎన్నిక చెల్లుతుందని తీర్పిచ్చారు

అరబ్బు రిపబ్లిక్ కొత్త మంత్రివర్గం

నిర్మాణానికి నాజర్ నిర్ణయం

కైరో, అక్టోబరు 7

సిరియా అరబ్బు రిపబ్లిక్ ఉపాధ్యక్షులూ బహరయిన సాబ్రిఅల్ అస్సాలి తన పదవికి రాజీనామా నివ్వడంతో, ఇప్పటున్న మంత్రివర్గాన్ని మార్చి ఒక కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి అధ్యక్షులు నాజర్ పూనుకుంటున్నారని ఈవేళరాత్రి చెల్లడయింది.

అస్సాలి ఇదివరలో సిరియా ప్రధానిగా ఉండేవారు. సిరియాని యునైటెడ్‌లో కలిపివేయడానికి 1954 లో ఇతను అప్పటి ఇరాక్ రాజు నూరీసాయిద్‌తో కలిసి ఒక కుట్ర పన్నారని ప్రస్తుతం బాగ్దాద్‌లో జరుగుతున్న విచారణల్లో బయటపడినట్లు ప్రముఖ ఈజిప్టు పత్రిక "అల్ అహ్రామ్" ఇటీవల ప్రకటించింది.

అస్సాలీని మివహాయించి, పదిహేనుమంగిలో ఒక కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచేందుకు నాజర్ పూనుకొన్నారని "పశ్చిమాసియా వార్తా సంస్థ" ప్రకటించింది.

రిపబ్లిక్ ఉపాధ్యక్షులలో మిగిలినవలుగురూ—మార్షల్ అబ్దుల్ హకీమ్ అమర్, అక్రమ్ హౌరాని, అబ్దుల్ లతీఫ్ బాగ్దాది, కొత్తమంత్రివర్గంలో ఉంటారని ఈ వార్తాసంస్థ తెలిపింది

అస్సాలి ప్రకటన

బాగ్దాదీవిచారణలో బయటపడిన పత్రాలను గురించి పత్రికలు అపార్థాలు కల్పిస్తూ ప్రకటనలు సాగించాయని సాబ్రిఅల్ అస్సాలి నేడొక ప్రకటన చేశారు. సిరియా - ఇరాక్ ఏకీకరణ అనేది చాల కాలంగా కలగుతూ వచ్చిన సమస్య అనీ, ఎన్నోసార్లు దానిని గురించి చర్చలు జరిగాయనీ ఆయన తెలిపారు

యు. పి. వరదలు

లక్నో, అక్టోబరు 6

ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల ఉత్తరప్రదేశ్‌లో పలుచోట్ల ప్రజలు నానా అవస్థలకు లోనవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఏలేశ్వరం వద్ద తవ్వకాలు బంద్

కారణం చెప్పడానికి కేంద్ర పురాతత్త్వ శాఖాధికారి నిరాకరణ

హైద్రాబాద్, అక్టోబరు 7

నాగార్జునకొండవద్ద బౌద్ధ అవశేషాల తవ్వకం అనుకొన్న ప్రకారం వచ్చే సంవత్సరాంతానికి ముగియగలదని భారత పురాతత్త్వ శాఖ డైరక్టరు జనరల్ శ్రీ ఎ. ఘోష్ ఆలభారం వెలిబుచ్చారు.

పురాతత్త్వశాఖ కేంద్ర సలహా సంఘం సమావేశంలో పాల్గొనడం కోసం తమను నిన్న నిన్నటికి ఢిల్లీ నుండి వచ్చారు.

నాగార్జున కొండవద్దగల ఏలేశ్వరంలో తవ్వకాలను నిలుపుదేసిన విషయాన్ని గురించి ఆయన మాట్లాడానికి నిరాకరించారు. ధనాభావంవల్ల ఏలేశ్వరం తవ్వకాలను కొద్దినెలల కిందట హఠాత్తుగా ఆపుచేశారు. కేటాయించిన మేరకు ధనం అంతా వెచ్చించి తవ్వకాలు సాగించారు. ధనం అయిపోవడంతో తవ్వకాలు మధ్యలో ఆపివేశారు.

నాగార్జున కొండ తవ్వకాలు చూడ్డానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం అక్కడ వసతి సౌకర్యాలు లేవు. ఆ విషయంలో కూడా శ్రీ ఘోష్ మాట్లాడ్డానికి నిరాకరించారు. తమ శాఖకు తవ్వకాలకు సంబంధం వుందనీ మిగతా వ్యవహారాలన్నీ రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినవనీ ఆయన అన్నారు.

ఒరిస్సాలో కటకం వద్దగల రత్నగిరిలో ఒక బౌద్ధ విహార స్థలాన్ని పురాతత్త్వ శాఖవారు కనుగొన్నారని ఆయన వెల్లడించారు. (పి. పి.)

ఆర్. యమ్. యస్. ఆంధ్ర సర్కిలు కొత్త కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, అక్టోబరు 6

ఈనెల 8 వ తేదీన ఇక్కడ జరిగిన ఆంధ్రరైల్వే మెయిల్ సర్వీస్ మూడవ శ్రేణి ఉద్యోగుల సాధారణ సమావేశంలో అధ్యక్షులుగా శ్రీ ఎస్. సి. సి. ఆంథోనిపిళ్ళై, (ప్రొమోషన్ సభ్యులు), ఉపాధ్యక్షులుగా ఎస్. మహాదేవయ్య, టి కోదండపాణి, కార్యదర్శిగా జి. నాగభూషణం, సహాయ కార్యదర్శులుగా ఎస్. జానకి రామయ్య, డి. ఎస్. ఎ. ఇమానుల్లా, ఆర్గనైజరుగా కె. బంగారు బాబు, ఆడిటరుగా టి వెంకట్రావు గారలు ఎన్నికైనారు.

ఆశాభంగం కల్గించిన ప్రభుత్వ చర్యలు

శ్రీ గోపాలన్, శ్రీ భూపేష్ గుప్తాల నిరసన

మద్రాసు, అక్టోబరు 6

రైల్వే కార్మిక యూనియన్ కోర్కెల్ని గూర్చి దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్‌తో జరిపిన సంప్రదింపులు తరుకి ఆశాభంగం కలిగించినవాడని పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ భూపేష్ గుప్తగారలు నేడొక ప్రకటనలో తెలిపారు.

గత మేమాసంలో సైనిటార్‌లో జరిగిన రైల్వేపారిశ్రామిక కార్మిక సమావేశం పొందించిన ప్రవర్తనా నిబంధనల రూపురేఖలే జనరల్ మేనేజరుకు తెలియవని కమ్యూనిస్టు సభ్యులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతిష్టంభనకు సంబంధించి ప్రభుత్వం ఆడి పర

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

సినిమాహాలు, గోదాములు, వాణిజ్యం

అమ్మకం ప్రకటన

ఖమ్మంపెట్టాపట్టణం కొత్తబజారు మంతి సెంటరులో స్టేటుబ్యాంకు సమీపమున రెండుయకరముల ఆవరణములో కట్టబడి పూర్తిజేసిన సినిమాహాలు, సుమారు 2 యకరముల కాళీస్థలం, మరియు సెల 1 కు రు 400/- అద్దెకట్టే 14 గోదాములు, ఈ మొత్తం సుమారు రు. 800000/- మూడు లక్షల ఖరీదుగల ఆస్తిని నుంచి నా స్వాధీనానుభవ హక్కుభుక్తము కలిగిన నాయొక్క సమువాటాను రు 50000/- యాభయివేల రూపాయలకు 15-10-59 తేదీవరకు విక్రయించదలచినాను. కొనదలచినవారు దయాలోగా నన్ను కలుసుకొనగలరు.

వివరములకు :
ఎస్తాబోయిన రామస్వామి,
ఎస్తాబోయిన రామదాసు,
నీజుబజారు, ఖమ్మంపెట్టు.

టెండరు నోటీసు

రేపల్లె తాలూకా సింగుపాలెం పంచాయితీ-ఈ దిగువ వుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు ది 15-10-58 ఉదయం 10 గంటలకు యీ క్రింది వారిచే తీసుకొనబడును. సాయంత్రం 4 గంటలకు తెరవబడును. టెండర్లకు 5% చొప్పున డిపాజిట్ చెల్లించవలెను.

1 కొల్లివారి బజారు చివరనుంచి మంచిరేటి వాగు వరకు రబ్బిష్ రోడ్డు ఎస్టిమేటు. రు 1700/-

2. సింగుపాలెం ఎస్కవేషన్ రోడ్డు మట్టిపని, కాంక్రీటు మెంటు ఎస్టిమేటు రు 5909/-

3 లైబ్రరీ బజారులో సైడు కాల్వకు తూములేసి, సైడు గోడలు కట్టుట; ఎస్టిమేటు రు 270/-

4 మూలపల్లి చెర్వులో 4 అడుగుల డయామీటరుగల సిమెంటు వరలతో వాగి అనుర్చి, చుట్టూ మట్టి వేయుట; ఎస్టిమేటు రు 400/-

ఇట్లు,
పట్టా రామలింగయ్య,
ప్రెసిడెంటు, సింగుపాలెంపంచాయితీ

టెండరు నోటీసు

చిన ఓగిరాల పంచాయితీ ఏరియాలో ఈ క్రింద తనుపరచిన రబ్బిష్‌రోడ్లు రిపేర్లు మరియు రబ్బిష్‌రోడ్లు వేయుటకు పంచాయితీ ప్రెసిడెంటు గారిచే తి.17-10-58 తేదీ శుక్రవారం సాయంత్రం 3 గంటలవరకు క్వోట్ టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండర్లు తెరువబడును. క్రింది టెండరుదారు టెండరుతోపాటు నూటికి రూ 5/-ల చొప్పున డిపాజిటు చెల్లించిన రశీదు జతపరచవలెను. డిపాజిటు లేని టెండరు అంగీకరించబడదు. ఏకక్క టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని కారణము తెలుపకయే నిరాకరించుటకు ప్రెసిడెంటు గారికి అధికారము కలదు. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

రబ్బిష్‌రోడ్ల రిపేర్లు

సం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిటు
1.	తూర్పు బజారు రబ్బిష్‌రోడ్డు రిపేరు	రు. 990/-	రు. 50/-
2.	మధ్య ,, ,, ,,	910/-	45/-
3.	పడమర ,, ,, ,,	840/-	42/-
4	మర్రిచెట్టు క్రిందిబజారు ,, ,,	190/-	10/-
5	తాతారావు ఇంటిప్రక్కనందు ,,	125/-	5/-
6	కె. కుటుంబయ్య ఇంటినుండి పి. వి. వెంకట నారాయణ ఇంటివరకుగల బజారు రబ్బిష్‌రోడ్డు రిపేరు	260/-	13/-
7.	దోసేపూడివారి బజారు రబ్బిష్‌రోడ్డు రిపేరు	810/-	15/-
8.	మూలపల్లి మధ్య ,, ,, ,,	825/-	16/-
9.	చినచెరువునుండిమూలపల్లివరకు ,, ,,	480/-	22/-
10.	కేవాలయం ఉత్తరంబజారు ,, ,,	500/-	25/-
11.	పల్లధ సేనాని బజారు ,, ,,	500/-	25/-

కొత్త రబ్బిష్‌రోడ్లు వేయుట

1.	కరణంగారి ఇంటినుండి పెదచెరువు వరకు	500/-	25/-
2.	రత్నం ఇంటినుండి చినచెరువు వరకు	310/-	16/-1
3.	మూలపల్లి పడమర 1వ బజారు	225/-	12/-
4.	మూలపల్లి ,, 2వ ,,	210/-	11/-
5.	అనుంధతీయుల నూతిచుట్టూ రబ్బిష్ వేయుట	130/-	7/-
6.	హరిజనుల ,, ,,	340/-	17/-

(సం.) బండి వెంకట కృష్ణయ్య,
ప్రెసిడెంటు, చినఓగిరాల పంచాయితీ.
6—10—58.

గిద్దలూరులో చైనా రిపబ్లిక్ దినోత్సవం

గిద్దలూరు, అక్టోబరు 3

చైనా రిపబ్లిక్ వార్షికోత్సవ సందర్భంలో అక్టోబరు 1వ తేదీ గిద్దలూరులో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన పెద్దబహిరంగసభ జరిగింది.

శ్రీ పూల సుబ్బయ్య అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టు నాయకులు శ్రీ గుర్రం వెంకటరెడ్డి, శ్రీతుపాకుల బసవయ్య, శ్రీ పోచిన రామిరెడ్డి గత 9 సంవత్సరాలలో చైనారిపబ్లిక్ సాధించిన ఘనవిజయాలపై ఉపన్యసించారు.

ఆహార సమస్యా పరిష్కారానికి కేంద్రం సూచించినట్లు రాష్ట్రంలో అఖిలపక్ష సభ జరపాలని కమ్యూనిస్టుపార్టీ కోరింది.

రేడియో

గురువారం అక్టోబరు 9

విజయవాడ

ఉదయం : 7-0 వా. వా; 7-15 షేక్ జాన్‌సాహెబ్ : నాదస్వరం; 7-45 సంగీతశిక్షణ; మధ్యాహ్నం : 1-30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్; 2-0 వేణువు: నిలయ విద్వాంసుడు; సాయంత్రం : 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-30 'చర్చవేళ' (హైదరాబాద్ నుండి రిలే); 7-45 రాగం, తానం, పల్లవి; 8-40 గానలహరి; 9-15 లలితసంగీతం; 9-30 అఖిలభారత రూపకకార్యక్రమం 9-45 షేక్ జాన్‌సాహెబ్: నాదస్వరం; 10-30 నమాప్తి.

హైద్రాబాద్

ఉదయం: 8-30 హిందూస్తానీ సంగీత శిక్షణ (సీనియర్లకు); మధ్యాహ్నం : 12-30 రాగధార; 1-30 ఫజల్; 2-0 శాస్త్రీయసంగీత్; 2-20 నుఖ్‌మసంగీత్; సాయంత్రం : 7-15 సుఖియాం (ఉర్దూ); 7-30 'చర్చవేళ'; 8-40 విరాళసంగీతం; 8-45 సుశీలా వ్యాపారి: గీత్, భజన్; 10-0 హిందూస్తానీసంగీతం; 10-30 నమాప్తి

మద్రాసు (బి)

ఉదయం: 7-15 వాద్యసంగీతమునిలయ విద్వాంసులు; 7-30 మద్రాస్ నుండిరిలే; మధ్యాహ్నం : 1-0 గీతమాలిక; 1-40 కదంబం (రికార్డు); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం : 5 50 స్థానిక ప్రకటనలు; 7-15 కదంబం; 7-30 ఆకాశవాణి వాద్యగోష్ఠి; 8-40 కేరళ జానపద పాటలు; 9-30 విజయవాడనుండి రిలే; 10-0 వాద్యసంగీతం: కె ఎస్. నారాయణస్వామి; 10-30 నమాప్తి.

మెదక్ జిల్లా కమ్యూనిస్టు మహాసభ: ఉత్సాహకర దృశ్యాలు

సిద్దిపేట, అక్టోబరు 6

1350 మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు ప్రాతినిధ్యం వహించే 130 మంది ప్రతినిధులు మహోత్సాహ వాతావరణంలో ఇక్కడ మెదక్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ తృతీయ మహాసభ జరుపుకొన్నారు.

మహాసభ ఈనెల 1, 2, 3 తేదీలలో జరిగింది. 3 వ తేదీ 15 వందల మంది తో ఊరేగింపు జరిగింది. ఎర్రజండాలతో, పార్టీనినాదాలతో, 28 జతల ఎడ్లబండ్లు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డి, శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, మెదక్ జిల్లా కమ్యూనిస్టు నాయకులైన శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి, శ్రీ గురువారెడ్డిగార్లను పట్టణ వీధులలో ఊరేగించారు. తరువాత జరిగిన బహిరంగసభకు 10 వేల మందికి పైగా ప్రజలు వచ్చారు. సిద్దిపేట చుట్టుపట్టువగల 20, 25 గ్రామాల నుండి దప్పులు, కొమ్ములతో తండోప తండాలుగా ప్రజలు ఊరేగింపుగా వచ్చి బహిరంగసభలో పాల్గొన్నారు.

మహాసభకు కేవల్ కిషన్, సిరా మహీద్, యస్. రామచంద్రారెడ్డి గార్లతో అధ్యక్షవర్గం ఎన్నుకోబడింది. సభారంభంలో శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ పతాకోత్సవం చేశారు. శ్రీయుతులు గురువారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, విఠల్‌రెడ్డి, మెహియుద్దీన్, ఎస్. బాలిరెడ్డి గార్లతో కూడిన పౌరధ్యక్షసంఘం ఎన్నుకోబడింది. అమరవీరులకు పుష్పాంజలి సమర్పించబడిన తరువాత జిల్లా కార్యదర్శి శ్రీ గురువారెడ్డి మహాసభకు సమర్పించిన నివేదికపై చర్చలు జరిగినవి. చర్చలో 25 గురు ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చలనంతరం వచ్చిన సవరణలను, సూచనలను దృష్టియందుంచుకొని కొత్తగా ఎన్నుకోబడిన కార్యవర్గం నివేదికకు తుది స్వరూపము యిచ్చి 15 దినాలలో నివేదికను తయారుచేసి ప్రతినిధులకు, తాలూకా, గ్రామశాఖలకందించాలని జిల్లా మహాసభ తీర్మానం చేసింది.

జిల్లా ప్రజల్ని ఎదుర్కొంటున్న క్రింది సమస్యలపై చర్చించి జిల్లా మహాసభ తీర్మానాలు గావించింది.

లావుసీభూములు చేస్తున్న దీద ప్రజానీకం చేతుల్లో గల భూములు నుండి దేవఖల్ గావింపబడే ప్రమాదంగల అజ్జలను ప్రభుత్వం ఇటీవల గావించినందుకు జిల్లామహాసభ తన అసమ్మతిని ప్రకటించి, ఆ ఉత్తర్వులను ఉపసంహరించేలా జిల్లా అంతటా ఆందోళన చేయాలని తాలూకా కమిటీలను ఆదేశించింది.

జిల్లాలో గల ఏజెన్సీ జాతీయ విస్తరణకేంద్ర సలహా కమిటీలందూ కమ్యూనిస్టుపార్టీకి ప్రాతినిధ్యం ఇవ్వనందుకు ప్రభుత్వానికి జిల్లా మహాసభ తన తీవ్రమైన అసమ్మతిని ప్రకటించింది. కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులను ఆ కమిటీలలోకి తీసుకునే విధంగా ఆందోళన గావించుటకు తాలూకా కమిటీలకు పిలుపునిచ్చింది.

మెదక్ జిల్లా కేంద్రమును సంగారెడ్డినుండి మెదక్ పట్టణానికి మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానము గావించబడినది.

ప్రభుత్వం ప్రతి సంవత్సరము కొన్ని లక్షల రూపాయల విలువగల ఎరువు, విత్తనాలు, ఆయిల్ ఇంజన్లు మొదలగువాటిని తక్కావీలుపేర ఇస్తున్నది. దీద, మధ్య రైతాంగానికి అట్టి తక్కావీ రూపేణ ఎరువులు, విత్తనాలు తక్కావీ అప్పులు ఇవ్వబడుటలేదని పెద్ద భూస్వాములకు, జమీందార్లకు మాత్రమే ఇవ్వబడుచున్నందుకు జిల్లా మహాసభ తన విచారాన్ని తెలియజేసింది. అట్టి లేద రైతాంగానికి ఇట్టి తక్కావీలు ఇప్పించుటకు తాలూకా కమ్యూనిస్టుపార్టీలు పూనుకొని కార్యాచరణకు పూనుకోవలెనని ఈ మహాసభ కోరింది.

మేజర్, మైనర్ ప్రాజెక్టుల నిర్మాణమునుగురించి మహాసభలో తీర్మానాలు చేయబడ్డాయి.

జిల్లాలోని గవర్నమెంటు నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థిని ఓడించుటకు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, నియోజకవర్గ ఓటర్లు తమ కంగు కర్తవ్యాన్ని నిర్వహించాలెనని విజ్ఞప్తి చేసింది.

తరువాత 85 గురితో కూడిన జిల్లా కమిటీని ఎన్నుకొన్నారు. శ్రీ గురువారెడ్డి జిల్లాకమిటీ కార్యదర్శిగా, శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి, శ్రీ కేవల్ కిషన్, శ్రీ విఠల్‌రెడ్డి, శ్రీ మెహియుద్దీన్‌గారలు సభ్యులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీ గురువారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో జిల్లామహాసభలో గావించిన తీర్మానాలను ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు వివరించారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులగు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూసంస్కరణల బిల్లును ప్రజానీకం కట్టిక ఎదిరించి ప్రభుత్వాన్ని లొంగదీయవలెనని ప్రజానీకానికి విజ్ఞప్తి గావించారు.

శ్రీ రావినారాయణరెడ్డిగారు తరువాత 17 మాసాలనుండి కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను, సంజీవరెడ్డిగారి ప్రభుత్వం గావించుచున్న అభివృద్ధి నిరోధక చర్యలతో పోల్చిచూపుచూ ప్రసంగించారు.

భువనగిరి తాలూకా, గద్వాల్ తాలూకా, ఖమ్మంజిల్లా దళాల జిల్లాస్థాయి ప్రదర్శనాలతో సభ ముగిసింది.

మంగళగిరిలో బియ్యంధర పెరుగుదల

మంగళగిరి, అక్టోబరు 6

ప్రభుత్వ బియ్యం సేకరణ విధానానికి నిరసనగా మంగళగిరిలో రైసుమిల్లులు కట్టివేసినందువలన బియ్యంధర మరికొంత పెరిగింది. అందువల్ల పేదప్రజలు చాలా బాధపడుతున్నారు.

ఈ గ్రామంలో 8 రైసుమిల్లులు వున్నవి. రైసుమిల్లులు కట్టివేసిన వెంటనే కర్తలుల అంతవరకూ రూపాయకు 14 గిద్దలు యిస్తున్న బియ్యం రూపాయకు 13 గిద్దలు చేశారు.

సభలు సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఈ నెల 11, 12 తేదీలలో గుంటూరులో రాష్ట్రకార్యాలయంలో జరుగుతుంది.

♦ ♦ ♦

గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం ఈ నెల 18, 19 తేదీలలో గుంటూరులో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయంలో జరుగుతుంది.

♦ ♦ ♦

రేపల్లెతాలూకా యువజన కార్యకర్తల సమావేశం ఈనెల 12 వ తేదీ ఉదయం 11 గంటలకు రేపల్లెలో జరుగుతుంది.

♦ ♦ ♦

దక్షిణ ఆంధ్ర మండల హిందీ మహాసభలు చిత్తూరు జిల్లా మదనపల్లిలో అక్టోబరు నెల 19, 20, 21 తేదీలలో జరుగుతాయి.

♦ ♦ ♦

అమరజీవి కంటి రాజేశ్వరరావు ఆదర స్మారకసభ నవంబరు 6 వ తేదీ బాపట్లలో జరపాలని నిశ్చయించారు.

♦ ♦ ♦

నెల్లూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ మహాసభ గంగపట్నంలో ఈ నెల 18, 19 తేదీలలో జరపాలని తాలూకా కమిటీ సమావేశంలో నిర్ణయించారు.

♦ ♦ ♦

హైద్రాబాదునగర కమ్యూనిస్టు మహాసభ ఈ నెల 17 నుండి 20 వరకు జరుగుతుంది. 20 వ తేదీ జరిగే బహిరంగసభలో భారత కమ్యూనిస్టు నాయకులు శ్రీ కణదివే, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య పాల్గొంటారు.

♦ ♦ ♦

కర్నూలుజిల్లా నంద్యాల తాలూకా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభ ఈనెల 11,12 తేదీలలో నూనెపల్లెలో జరుగుతుంది.

♦ ♦ ♦

కొవ్వూరు, పోలవరం తాలూకాల కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఈ నెల 9, 10 తేదీలలో పోలవరంలో జరుగుతుంది. సమావేశం ఉదయం 10 గంటలనుండి ప్రారంభమవుతుంది.

నెల్లూరు జిల్లాలో అనావృష్టి

ప్రజల వలస ప్రారంభం

ఉదయగిరి, అక్టోబరు 5

నెల్లూరుజిల్లా ఉదయగిరి, కనిగిరి తాలూకాలలో ఇంతవరకు వర్షాలు లేవు. పెట్టిన పైర్లన్నీ ఎండిపోతున్నాయి. కనీసబావులలోనూడా చాలినన్ని నీళ్ళులేవు. కొన్ని గ్రామాలలో త్రాగుటకుకూడా నీరు లేదు. కొన్ని గ్రామాలలోని రైతులు, పేదప్రజలు పట్టాప్రాంతాలకు వలస పోతున్నారు. ఒక్క వింజమూరు గ్రామంనుండి దాదాపు 60 కుటుంబాలు నెల్లూరు, విజయవాడ, బుచ్చిరెడ్డిపాలెం వంటలకు గ్రామాలకు వెళ్ళారు. కొందరు మద్రాసు, తంగుపూరు మొదలగు దూరప్రదేశాలకు వలస వెళ్ళుకున్నారు.

బోర్డు పాఠశాల భవన నిర్మాణానికి విరాళం

గురజ, అక్టోబరు 5

గురజ బోర్డు ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి రు. 5000/- విరాళమిస్తామని శ్రీ అట్లూరి జానకి రామయ్యగారు తొలుత 2 వ తేదీ ఇక్కడ జరిగిన సభలో ప్రకటించారు.

పెదూరు గ్రామంలో మొట్టమొదటి పనిగా ఈ పాఠశాల భవనాన్ని తమ ఆధ్వర్యాన నిర్మిస్తామని డిప్యూటీ మెంటు ఆఫీసరు చెప్పారు.

గాజులరేగ బ్లాక్ కేంద్రం బదిలీ?

గాజులరేగ, అక్టోబరు 5

విశాఖజిల్లా గాజులరేగ బ్లాక్ పరిధిలో మెంటు కేంద్రాన్ని గాజులరేగ గ్రామంనుండి తీసివేసి వేరొక ప్రదేశానికి బదిలీచేయ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇందుకు కొంత మంది వత్తిడే కారణం.

'ఎస్టేటు రైతులపై శిస్తు, నీటి తీర్వా పెంపు చేయరాదు'

పార్వతీపురం తాలూకా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభ తీర్మానం

లఖణాపురం అక్టోబరు 5

ఎస్టేట్ల సర్వే సెటిల్‌మెంటు పూర్తి అయి, తరంవారి శిస్తు నిర్ణయం జరిగేవరకు ఎస్టేటు రైతులపై శిస్తు, నీటి తీరువా పెంపుదల రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ పార్వతీపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ లఖణాపురంలో సెప్టెంబరు 29, 30 తేదీలలో జరిగింది. 35 గురుప్రతినిధులు హాజరైనారు. జిల్లా పార్టీ సభ్యులు శ్రీ ఎం. బాబు పరాంకుశం, జిల్లాకమిటీ కార్యదర్శి శ్రీ గోవిందరాజులు, కార్యవర్గ సభ్యులు శ్రీ రామలింగాచారి మహాసభలో పాల్గొన్నారు. 29 వ తేదీ మధ్యాహ్నం అమరజీవి మెరగన సూర్యనారాయణ సమాధివద్దకు వెళ్ళి శ్రద్ధాంజలి ఘటించారు.

సాయంకాలం 4 గంటలకు శ్రీ ఎం. వెంకటరాయుడుగారి అధ్యక్షతనమహాసభ ప్రారంభమైంది. శ్రీ గోవిందరాజులుగారు సభను ప్రారంభించారు. శ్రీ రామలింగాచారి గారు తాలూకా రాజకీయపరిస్థితిపై మాట్లాడారు. శ్రీ బాబూ పరాంకుశంగారు తాలూకా రైతుసమస్యలను వివరించారు.

తాలూకాలో రైతుసంఘ సభ్యత్వం 2000 వేలు చేర్చించాలని కోటాలు తీసుకొన్నారు. భూసంస్కరణల పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి సంతకాల సేకరణ కార్యక్రమం తీసుకొన్నారు. నవంబరు మొదటివారంలో జరుగబోతున్న సాహిత్యవారంలో రు 300 ల సాహిత్యాన్ని అమ్మాలని కోటాలు తీసుకొన్నారు.

ఈ దిగువ పేర్కొన్నవారితో తాలూకా కమిటీని ఎన్నుకొన్నారు. శ్రీయుతులు బాబూ పరాంకుశం, యం. వెంకటరాయుడు, సుందరం దొర, గుంట్రెడ్డి చిన్నమరాయుడు, పి. సత్యనారాయణ, జి. చినసన్యాసియుడు, యస్ సత్యనారాయణ, మరో ఇద్దరు సభ్యులు. కార్యదర్శిగా శ్రీ యమ్. వెంకటరాయుడుగారిని ఎన్నుకొన్నారు.

బలూపూర్ కుమారికా ఎస్టేటును జమీందారీ రద్దుశాసనం ప్రకారం 10 యేండ్ల తరువాత మొన్నటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. రైతాంగంపై తేలిన శిస్తు బకాయిలు ఒకేసారి గాక మూడు వాయిదాల్లో ప్రభుత్వం వసూలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శిస్తుతగ్గింపుశాసనం ప్రకారం ఎస్టేటులో సర్వే సెటిల్‌మెంటులు జరిగి న్యాయమైన జిరాయితీలేటు నిర్ణయించకముందు ప్రస్తుతం నిర్ణయించిన ఉజ్జాయింపుశిస్తునఎస్టేట్లలో రైత్వారీ లేట్లకంటె కట్టింపుగా వున్నవి. ఇప్పటికే కట్టింపు శిస్తులు చెల్లిస్తున్న ఎస్టేటు రైతులపై శిస్తు నీటితీరువాల హెచ్చింపు రైత్వారీ రైతులతోపాటు చేయడం అన్యాయం. ఇలా శిస్తు తగ్గింపు శాసనమొక్క ఆశయాన్నే భంగపరుస్తున్నది. కావున ఎస్టేట్లు సర్వే సెటిల్‌మెంటు జరిగేవరకు శిస్తు నిర్ణయం జరిగేవరకు శిస్తు నీటితీరువా పెంపుదలను ఎస్టేటు రైతులపై రద్దుచేయాలని యీ సభ వారు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

గన్నవరంతాలూకా కమ్యూనిస్టు మహాసభ

గన్నవరం, అక్టోబరు 6

గన్నవరం తాలూకా కమ్యూనిస్టు మహాసభ బాపులపాడు మండలం నిమ్మకూరులో ఈ నెల 11, 12 తేదీలలో జరపడానికై శ్రీ లింగంసుబ్బారావు, శ్రీ తమ్మిశెట్టి శ్రీమన్నారాయణగార్ల అధ్యక్షతన కార్యదర్శుల పై 25 మందితో ఆహ్వానసంఘం ఏర్పడి, ఏర్పాట్లు అతి చురుకుగా సాగిస్తున్నారు.

తిరిగి ఇన్‌ఫ్లూయంజా జ్వరాలు

పొలకొల్లు, అక్టోబరు 4

నర్సాపురంతాలూకా గ్రామాలలో తిరిగి ఇన్‌ఫ్లూయంజా జ్వరాలు వస్తున్నాయి. ప్రతి యింటిలో ఒక రిద్దరు మంచం పట్టారు. ఆచంట, కొడమంచిలి గ్రామాలలో జ్వరంవల్ల ప్రజలు బాధపడుతున్నారు. అయితే గతంలో వచ్చినంత వుధృతంగాలేదు.

బస్సు కండక్టరు వివాదంపై తీర్పు

రాజమండ్రి, అక్టోబరు 6

రామచంద్రరావు అనే కండక్టరును ఎ. డి. ఆ. 1936 బస్సు యజమాని పనిలోనుంచి తొలగించిన విషయమై గుంటూరు లేబరుకోర్టువారు విచారణ జరిపారు. వారు ఇచ్చిన తీర్పు ఆంధ్రప్రభుత్వ గెజిట్టులో ప్రకటింపబడింది.

లేబరుకోర్టు తీర్పులో, కండక్టరు రామచంద్రరావు తనంత తానుగానే మానివేసినాడని యజమాని చేసిన వాదనను నిరాకరించారు. యజమానే రామచంద్రరావును పనినుంచి తొలగించినట్లు సాక్షులద్వారా రుజువయిందని, అందుచేత అతనిని తొలగించడం సక్రమమైనదికాదని తీర్పు ఇచ్చారు. పనిలోనుంచి తొలగించిన 21-7-57వ తేదీ మొదలు 30-4-58 వ తేదీవరకు రామచంద్రరావుకు రు. 800 వైచిలుకు జీతంక్రింద చెల్లించి, 1-5-59 వ తేదీ మొదలు తిరిగి ఇతనిని పనిలోనికితీసుకొనేవరకు నెలకు రు.36-15 న. పైలు చొప్పున ఖర్చులనిమిత్తం రు 25/-లు ఇవ్వాలని తీర్పు యివ్వబడింది.

ఈకేసు విచారణ సమయంలో కండక్టరు తరఫున తూర్పు గోదావరి జిల్లా హెచ్.టి.డబ్ల్యు పోర్టు వర్కర్స్ యూనియన్ ప్రతినిధిగా శ్రీ బి. యల్. యన్. శాస్త్రి వాదించారు. తన కేసును యజమానే వాదించుకొన్నాడు.

బాహుబలేంద్రునిగూడెం పంచాయతీ ఉప ఎన్నిక

గన్నవరం, అక్టోబరు 6

గన్నవరం తాలూకా బాహుబలేంద్రునిగూడెం గ్రామ పంచాయతీ ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ దేవూరి గోపాలరావుగారు 88 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు.

పాడుపు ఉద్యమానికి ప్రతి ప్రభుత్వోద్యోగి కొంత సాయం జేయాలని తిరువనంతపురంలో సమావేశమైన వివిధ శాఖల అధిపతులు తీర్మానించారు.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

యూనిట్ :
ఆంధ్ర ఇన్సూరెన్సు ఏజెన్సీ లిమిటెడ్,
మచిలీపట్నం.

గుంటూరు జిల్లా కుంకలమర్రి గ్రామ కాపురస్థుడు శ్రీ కొమ్మోజి అప్పారావు గారి కివ్వబడిన పాలసీ నెం. 54565 పోయినదని తెలియ వచ్చినది. కావున యీ ప్రకటన తేది మొదలు ఒక నెల రోజులలోగా అర్థంతరము మాకు చేరని యెడల వారికి డూప్లికేటు పాలసీ యివ్వబడును.

(సం.) జె. మల్లాన్,
డివిజనల్ మేనేజరు, బందరు, 24-9-58.



"మీస్ జూలేబు సెట్ మీదకు వచ్చు
టకు విరాళిస్తున్నది. టినోహాల్ తో
తెలుపు జేయుటకు చిరెను ధరించియున్న ఆ
"అక్షర" వృద్ధుడును చూడగోరు చున్నది
అని ఆమె చెప్పుచున్నది."

"టినోహాల్" టి.ఆర్. వెయిగి ఎండ్ కం. బాంబే, బ్రిటిష్ ఇండియా మార్కు
విక్రయించు వారు: సుప్రీమ్ గెడ్డిగ ప్రైవేట్ లిమిటెడ్, వారి వారి, బరోడా.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: సుప్రీమ్ గెడ్డిగ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, పి.బి. బాక్సు నం. 995, బొంబాయి.
SISTA'S-SG-43-TEL.

కాలాత్ నవాబు మీర్ ఖాన్ అరెస్టు

పదవీభ్రష్టుణ్ణిచేస్తూ పాక్ అధ్యక్షుని డిక్రీ

కరాచీ, అక్టోబరు 6

మొన్న మొన్ననే పాకిస్తాన్‌పై తిరుగుబాటు ధ్వజమెత్తిన కాలాత్ నవాబ్ మీర్ అహమ్మద్ యార్ ఖాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం నేడు పదవీ భ్రష్టుణ్ణి చేసి, అరెస్టు గావించింది.

బెలూచీస్థాన్‌లో అంతర్భాగంగా వున్న కాలాత్‌కు మీర్ ఖాన్ మూడో సంస్థానాధిపతి. ఈయన వయస్సు 50 సంవత్సరాలు.

నేటి ఉదయం పాక్ అధ్యక్షుని ఉత్తర్వును పురస్కరించుకొని మీర్ ఖాన్‌ను కాలాత్‌లోని ఆయన ప్రాసాదంలో అరెస్టు చేశారు. కాలాత్ సంస్థానం 1948 లో పాకిస్తాన్‌లో విలీనమైనప్పుడు మీర్ ఖాన్‌కు పాక్ ప్రభుత్వం యిచ్చిన గౌరవబిరుదూ ఆయనకున్న తదితర అధికారాలన్నీ నేటితో రద్దుగావించబడ్డాయి.

ఆ తర్వాత పాకిస్తాన్ భద్రతా చట్టం ప్రకారం ఈయన్ని అరెస్టు గావించారు. మీర్ ఖాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం యికమీదట పశ్చిమ పాకిస్తాన్‌లోని ఏ అజ్ఞాత ప్రాంతానికో బదిలీచేసి డిటెన్షన్‌లో వుంచుతుందని, ఈయనతనతో బాటు కుటుంబాన్నికూడా తీసుకెళ్ళడానికి అనుమతివ్వబడిందని యిక్కడి అధికార వర్గాలభావంతున్నారు.

మీర్ ఖాన్ కుమారుడు ఖాన్ దావుద్ ఖాన్‌ను (వయస్సు 18) వారసుడుగా ప్రకటించారు. ఇతడు ఇంగ్లండ్‌లో విద్యనభ్యసిస్తున్నాడు. పెలవులకు వచ్చిన దావుద్ ఖాన్ ప్రస్తుతం పాకిస్తాన్‌లోనే వున్నాడు.

పాకిస్తానితో కాలాత్ విలీనీకరణ రద్దయిందని మీర్ ఖాన్ కొంతకాలంగా ప్రకటిస్తూ వచ్చాడు. ఇందుకై యీయన తన మాజీ సంస్థానంలో ఒక పువ్వుమొగ్గనికూడా లేకుండాగావిస్తాడని చెప్పుకుంటారు.

నేడు అరెస్టు కాబోయేముందు మీర్ ఖాన్ కొంతమంది కార్యకర్తలతో సీక్రెట్ చర్చలు జరుపుతున్నారట. ఒకవైపున పాకిస్తాన్ సైన్యాలు మీర్ ఖాన్ ప్రాసాదాన్ని ముట్టడించగా మరోవైపునుండి జిల్లా అధికారులు ప్రాసాదంలోకి చొరబడి ఆయన్ని అరెస్టు చేశారని యిక్కడి వెలువడిన ఒక పత్రికా ప్రకటనలో వుంది.

అధికారులకు చిక్కకుండా వుండేందుకని మీర్ ఖాన్ కొంతసేపు ప్రతిఘటించారని, కాని లాభంలేకపోయిందని తెలుస్తోంది.

రైల్వే అభివృద్ధికి అప్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 6

భారతదేశంలో రైల్వేమార్గాలు, ఓడరేవుల, ఉక్కుపరిశ్రమల అభివృద్ధి పథకాలకు 1957-58 సంవత్సరాలలో ప్రపంచబ్యాంకు 82 కోట్ల రూపాయల రుణాన్ని మంజూరు చేసిందని ఆ బ్యాంకు వార్షిక నివేదిక నేడు వెల్లడిచేసింది.

45 కోట్ల రూపాయల రైల్వే మార్గాల విస్తరణకు, 21 కోట్లరూపాయలు ఓడరేవుల అభివృద్ధికి, 16 కోట్ల రూపాయలు ఉక్కు పరిశ్రమకు ప్రపంచబ్యాంకు రుణాన్ని మంజూరు చేసింది. ఈరుణానికోసంతో విదేశాల్లో 500 రైల్వేఇంజన్లు, ఇతర యంత్రాలు కొంటారు. కలకత్తా, మద్రాసు రేవులను అభివృద్ధిపరుస్తారు. తాతా ఉక్కు కంపెనీలో క్రొత్త యంత్రాలు అమరుస్తున్నారు. దామోదర ప్రాజెక్టుపథకానికి బ్యాంకు 150 కోట్లరూపాయల రుణ సహాయాన్ని యింతకుముందు యిచ్చింది.

భారతదేశానికి యీ బ్యాంకు ఇంతవరకు ఇచ్చిన అప్పు మొత్తం 202 కోట్ల రూపాయలు.

ప్రపంచబ్యాంకు ఈ సంవత్సరం మంజూరుచేసిన అప్పు మొత్తం 855 కోట్ల రూపాయలు. ఈరుణంలో సగం ఆసియాదేశాలకు యివ్వబడింది.

దక్షిణరైల్వే కార్మికుల కోర్కెల్ని ఆమోదించాలి

శ్రీ కె. యల్. నరసింహం విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 6

దక్షిణ రైల్వే కార్మిక సంఘంవారి కోర్కెలను ఆమోదించి, రైల్వే కార్మిక నాయకుడు శ్రీ ఆనంద నంబియార్ నిరాహార దీక్ష విరమించడానికి తగిన పరిస్థితులు కల్పించవలసినదిగా పార్లమెంటు సభ్యుడు, ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి అయిన శ్రీ కె. యల్. నరసింహంగారు రైల్వేమంత్రికి విజ్ఞప్తిచేస్తూ నేడొక ప్రకటన చేశారు.

వారు చేసిన ప్రకటనలో దక్షిణ రైల్వే మండలం ఏర్పడిన తరువాత అధికారులకు కార్మికులకు సంబంధాలు ఎలా రోజురోజుకు చెడిపోతున్నవో వివరించారు. 20 ఏండ్లుగా రైల్వేకార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తూ 20 వేల సభ్యత్వంగల దక్షిణరైల్వే లేబరు యూనియన్ కార్మికుల తరఫున అధికారులవద్దకు వెళ్ళి మాట్లాడడానికి కూడ అవకాశం కల్పించకపోవడం అన్యాయమన్నారు. రైల్వే అధికారులు, కార్మికుల సమస్యలపట్ల ఉపేక్ష వహిస్తున్నారని విమర్శించారు. ఉదాహరణగా క్రింది వివరాలు తెలియజేశారు.

"రైల్వే బడ్జెటులై రాజ్యసభలో చర్చజరిగినప్పుడు నేను విజయవాడ డివిజన్‌లోని పరిస్థితుల వివరించాను. కాని నేటికీ వేయిమంది ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు ఇవ్వలేదు. 12 వేల మంది విషయంలో లీవు రిజర్వులైడ్ కాలేదు. 5 వందలమందికి జీతాల బకాయిలు చెల్లించలేదు. 51 వ సంవత్సరం ఏప్రిల్‌నుండి ఉద్యోగాలు భాయపరచడమనేది జరుగలేదు. కార్మికులకు నష్టపరిహారం చెల్లించవలసిన కేసులు వేయికైగా పైగా కాకుండా మూల్గుతున్నాయి. కార్మికుల సమస్యల విషయంలో ఇలాంటి జాప్యం ఎందుకు జరుగుతున్నదో, పరిస్థితులు ఎందుకు ఇంత అధ్వాన్నంగా ఉన్నాయో విచారించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించవలసిన అవసరం వుంది. శ్రీ నంబియార్ ఆరోగ్యాన్ని గురించి ప్రతి రైల్వే కార్మికుడూ ఆందోళన పడుతున్నాడు. తక్షణమే ఆంధ్రప్రదేశ్‌లోని కార్మిక సంఘాలు రైల్వే కార్మికుల కోర్కెలపట్ల తమ సానుభూతి తెలుపుతూ సభలూ, ప్రదర్శనలూ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఢిల్లీకి శ్రీ బక్షీ రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 6

కాశ్మీర్ రాష్ట్ర ప్రధాని శ్రీ బక్షీ గులామ్ మహ్మద్ నేడు విమానంలో ఢిల్లీకి వచ్చారు. ఈయన యిక్కడ కొద్దిరోజులపాటు వుంటారు. ద్వితీయ ప్రణాళిక వనరులను గూర్చి శ్రీ బక్షీ ప్రణాళిక సంఘంతో చర్చిస్తారని తెలుస్తోంది. ప్రధానిని, కేంద్ర వ్యవహారాల మంత్రిని కూడా కలుసుకుంటారు.

శ్రీ హిరేన్ ముఖర్జీకి అస్వస్థత

హైదరాబాద్, అక్టోబరు 7

లోక్‌సభ కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ అస్వస్థతగా వున్నారు. అందుకని హైదరాబాద్‌లో కేంద్ర పురాతత్వ శాఖవారి సంఘం సమావేశానికి ఆయన రాలేకపోతున్నట్లు తెలియజేశారు.

ఆయన రాసున్న సందర్భంలో ఇక్కడ తిలక్ మెమోరియల్ హాలులో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన రేపు బహిరంగసభ ఏర్పాటు అయింది. కాని ఇప్పుడా సభను రద్దుచేయవలసి వచ్చింది. (వి. వి.)

అక్టోబరు 8 నుండి కాశీ విశ్వవిద్యాలయం మూత

న్యూఢిల్లీ, అక్టోబరు 6

పరిస్థితులు చక్కబడేవరకు బనారస్ హిందూ విశ్వవిద్యాలయాన్ని అక్టోబరు 8 నుండి మూసివేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కొచ్చిన్‌లో రెండవ నౌకా కేంద్రం

హైదరాబాద్, అక్టోబరు 6

సాధ్యమైనంతవరకు రెండవదాన్ని నిర్మాణ కేంద్రం కొచ్చిన్‌లోనే నెలకొల్పబడుతుందని కేంద్ర రవాణా, కమ్యూనికేషన్లమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

రోడ్డు రవాణా పథకాలు

శ్రీ పాటిల్ వివరణ

హైదరాబాదు, అక్టోబరు 6

కలకత్తానుంచి దుర్గాపూర్‌కి నూరు మైళ్ళమార్గం జాతీయ ఎక్స్‌ప్రెస్ రోడ్డు నిర్మించడానికి ప్రభుత్వం అయిదు కోట్లు కేటాయించిందని కేంద్రరవాణాశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇక్కడ ఆంధ్ర వాణిజ్య మండలి సమాఖ్యలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఈఎక్స్‌ప్రెస్‌రోడ్డుమీద మోటార్లు మాత్రమే ప్రయాణం చేయడానికి అనుమతి వుంటుందనీ ఇక్కడ పశువులు నడవడానికి వేరే రోడ్డు వుంటుందనీ ఆయన చెప్పారు.

ఈ రోడ్డుమీద నడవడంవల్ల పెట్రోలు కొంత ఆదా అవుతుందికనుక అలా నడిచే మోటార్లనుంచి సుంకం వసూలు చేస్తామన్నారు.

ఇలాంటి ఎక్స్‌ప్రెస్ రోడ్లనే దేశంలో ఇంకా ఇతర ప్రాంతాలలో కూడా నిర్మించే అవకాశం కలదని ఆయన చెప్పారు.

దేశంలో రవాణాను పెంపొందించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు.

అంతకుముందు వాణిజ్యమండలి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనరసు గారు మంత్రికి స్వాగతం చెప్పారు. ఆంధ్ర దేశంలో ఒక్క పెద్దపరిశ్రమకూడా ప్రభుత్వం నెలకొల్పకపోవడం చాలా ఆశ్చర్యకరంగా వుందని ఆయన అన్నారు.

ఆంధ్రలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని, ఒక ఉక్కు, ఇనుము ఫ్యాక్టరీని నెలకొల్పాలని సూచించారు. కృష్ణా గోదావరి నదులను కలుపుతూ జలమార్గాలను పెంపొందించాలని కూడా ఆయన సూచించారు.

బ్రహ్మపుత్రనుంచి కావేరివరకు జలమార్గాలు కలిపే పథకాన్ని గురించి కేంద్రం యోచించాలన్నారు.

జవాహరునగర్ పద్మసాలి సంఘం

హైదరాబాదు, అక్టోబరు 6

నగరంలోని జవాహర్‌నగర్ పద్మసాలిసంఘంవారి ప్రథమ మహాసభ మొన్న 2 వ తేదీన జరిగింది.

శ్రీ మురుమూరి మల్లయ్య అధ్యక్షులుగా, పిల్లలమర్రి రాములు ఉపాధ్యక్షులుగా, కృష్ణాజి సత్యలింగం ప్రధాన కార్యదర్శిగా, కొండా శ్రీశైలం సంయుక్త కార్యదర్శిగా, పర్వతం రాములు కోశాధికారిగా ఎన్నికయ్యారు. కార్యవర్గంలో మహిళలకు సభ్యులు కూడా వున్నారు. సమావేశానికి శ్రీ గుండు మల్లయ్య సంకులు, పి. రామయ్య, కొండబత్తిన హనుమంతరావు, పేడి జానకమ్మ గార్లు హాజరయ్యారు. (వి. వి.)

11 మంది మైకా కార్మికుల సస్పెన్షన్

నెల్లూరు అక్టోబరు 6

ఆంధ్రప్రదేశ్ మైకాకార్మిక యూనియన్ వర్కింగుకమిటీ నిర్ణయానుసారం, గత 25 దినాలనుండి సమ్మెచేస్తున్న మైకా కార్మికులు, శుక్రవారం ఉదయం పనిలో ప్రవేశించబోయారు. కాని గనియజమానులు సమ్మెలో పాల్గొనకుండా వున్న కొద్దిమంది పాత పనివారినీ, మరి కొందరు కొత్తవారినీ మాత్రం లోనికి రమ్మని సమ్మెలో పాల్గొనిన సుమారు 450 మంది కార్మికులను లోనికి రానీయకుండా గేట్లుబిగించేశారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు యీ కార్మికులంతా గేటు వెలుపలే కూర్చున్నారు.

ఈవిషయం జిల్లాకలెక్టరుకు తెలిసిందనీ, జిల్లాకలెక్టరు వెంటనే గట్లు తెరచి పనికి రాదలచిన కార్మికులను లోనికి పంపించాలనీ వైర్‌లెస్‌ద్వారా వార్త పంపించారనీ సూచిగా తెలుస్తున్నది. అప్పుడు గనియజమానులు సాయంత్రం మాత్రం గేట్లు తెరచి అందరికీ హాజరు వేశారు. అయితే పరోక్షితమైన యీ సమ్మెలో ముఖ్యపాత్ర వహించారని తమకు అనుమానంగల 14 మంది మిలిటెంటు కార్మికులను కాల నిర్ణయం లేకుండా సస్పెండు చేస్తున్నట్లూ కారణాలు తర్వాత తెలియజేస్తామనీ నోటీసులు అందజేసి వారి 14 మందిని సస్పెండు చేశారు.

ఈదినం జరిగిన విషయాలన్నీ బెల్లంపల్లి వెళ్తున్న రీజినలు లేబరు కమిషనరు (సెంట్రలు) గారికి వ్రాతపూర్వకంగా తెలియజేయబడ్డాయి. సమ్మె వుపసంహరించిన తర్వాత మరల యీ విధంగా 14 మంది కార్మికులను సస్పెండుచేయడం కార్మికులలోనూ, తదితర ప్రజలలోనూ చాల అలజడి కలుగచేస్తున్నది.

అమెరికాకు సోవియట్ నిరసన

వాషింగ్టన్, అక్టోబరు 6

స్టాలిన్ నిర్యాణాన్నిగూర్చి అమెరికా విదేశాంగ శాఖవారు ఒకటెలివిజన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇది కేవలం సోవియట్ యూనియన్‌పై అసభ్య ప్రచారం 'చేయడానికి' ఉద్దేశించబడిందని అమెరికాలోని సోవియట్ రాయబారి మైకేల్ మెన్షికోవ్ నేడు అమెరికా విదేశాంగశాఖకు తమ నిరసన తెలియజేశారు.

అంతేకాక మెన్షికోవ్ తమ నిరసన పొరాన్ని దాచుపెట్టలేదు. సోవియట్ అమెరికాల మధ్య స్నేహ సంబంధాలకు విఘాతం కలిగించే అటువంటి కార్యక్రమాలను యిక ముందు ప్రసారం చేయకుండా తగు జాగ్రత్తలు తాము వుంటామని హామీ యివ్వవలసిందిగా విదేశాంగ శాఖ ఉపమంత్రి రాబర్ట్ మర్ఫీని కోరానని మెన్షికోవ్ పత్రికల వారితో చెప్పారు.

ఇట్టిచర్యకు తీవ్రనిరసనను తెలియజేశానని ఆయన అన్నారు.

అఖిలభారత ఆర్.ఎమ్.ఎస్ సభ

రెండవరోజు కార్యక్రమం

విజయవాడ, అక్టోబరు 6

అఖిలభారత రైల్వే మెయిల్ సర్వీస్ యూనియన్ మూడవ తరగతి ఉద్యోగుల సర్వసంఘసభ్య సమావేశం నిన్న పార్లమెంటు సభ్యులు శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన ఇక్కడ జరిగింది. సభలో దాదాపు 200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ రాంప్రసాద చటర్జీ గత సంవత్సర నివేదికను ప్రవేశపెట్టగా చర్చించి ఆమోదించారు. భారత రాజ్యాంగంలోని 311 (2వ) అనుక్రింద అధ్యక్షునికి గల అధికారాలను గురించి (ఈ అధికారాల ద్వారా ఆయన ఎవర్నైనా ఉద్యోగం నుంచి తొలగించవచ్చును. దీనికి అపీలు లేదు.) జాతీయ రక్షణచట్టం, కాండక్టు రూల్సులోని 4 'ఎ' 4 'బి' లను గురించిన విషయాలపై చర్చలు జరిగాయి.

నేడు కూడా విషయనిర్ణయసభ జరుగుతున్నది.

దక్షిణమండలసమితి సమావేశం

తిరువనంతపురం, అక్టోబరు 6

దక్షిణ మండల సమితి అక్టోబర్ 27 న తిరువనంతపురంలో సమావేశం కావచ్చునని తెలుస్తోంది.

చైనా ప్రకటనకు అమెరికా హర్షం

వాషింగ్టన్, అక్టోబరు 6

తైవాన్ జలసంధి ప్రాంతంలో కారం రోజులపాటు గుండ్లవర్షాన్ని నిలుపుదల చేస్తూ నవచైనా ప్రభుత్వం చేసిన ప్రకటనకు నేడు అమెరికా విదేశాంగ శాఖ తమ హర్షం వెలిబుచ్చింది. చైనాతీసుకున్న తన నిర్ణయం శాశ్వత "యుద్ధవిరమణ"కు దారితీసే పక్షంలో కొమింటాంగ్ శాఖలకు అమెరికా శాఖలు తైవాన్ తీరం ఉండవలసిన అవసరమే కలుగదనికూడా అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

చైనా ప్రభుత్వ ఉద్దేశాలేవైనా, కారంరోజులపాటు గుండ్లవర్షాన్ని ఆపివేస్తూ చేసిన ప్రకటనకు అమెరికా ప్రభుత్వం హర్షిస్తోందని అమెరికా కాత్కాలిక విదేశాంగ మంత్రి క్రిస్టియన్ హెర్టరు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చైనా ప్రకటనలో "కమ్యూనిస్టు ప్రచార శాసనం" వున్నా, యుద్ధ విరమణ వైపుకే ఆ ప్రకటన దారితీస్తున్నట్లున్నదని ఆయన వ్యాఖ్యానించారు. అందు చేత నే కొమింటాంగువారితో కలసి ఈ ప్రకటనను అమెరికా శ్రద్ధగా పరిశీలిస్తోందని అన్నారు.

క్విమోయ్‌కు సప్లయిలు చేరవేస్తున్న కొమింటాంగ్ శాఖలకు అంగరక్షకులుగా వినియోగపడుతున్న అమెరికా యుద్ధనౌకల్ని వెనుకకు పిలిచేందుకై అమెరికాప్రభుత్వం తైవాన్ జలసంధి ప్రాంతంలోని సప్తమ నౌకాదళానికి ఉత్తర్వులను జారీచేశారా అన్న విషయమై అమెరికాఅధికారులు సూటిగా సమాధానం చెప్పనిరాకరించారు.

క్విమోయ్‌పై చైనావారు మెట్టమొదటగా "దాడి" సలపడంవల్లనే అమెరికా కొమింటాంగ్ సేనల రక్షణకు దిగాల్సివచ్చిందని యిక్కడ అత్యంత విశ్వసనీయ వర్గాలవారంటున్నారు.

"మా అవసరాన్నిబట్టి మాప్రయోజనాలకనుగుణ్యంగానే మా కార్యాచరణను మేము నిర్ణయించుకుంటాం" మని వారంటున్నారు.

ముప్పుందు ఎట్టి "దాడులు" చైనా జరపకుండావుంటే, అమెరికన్ నావికులు కొమింటాంగ్ వారికి అంగరక్షకులుగా వెళ్ళకలసిన అవసరం వుండదని వారు వాదిస్తున్నారు.

చాంగ్ ముతా తిరస్కృతి

తైపే, అక్టోబరు 6

క్విమోయ్, మట్సూ దీవులపై కాల్పులను నవచైనా ఒక వారం రోజులపాటు నిలుపు చేయటాన్ని లక్ష్యపెట్టక నక్కరలేదని చాంగ్ ముతా ఒక ప్రకటన చేసింది.

కొమింటాంగ్ శాఖలకు అమెరికా యుద్ధనౌకలు అండగా వెళ్ళాడన్న చైనా ప్రభుత్వ విజ్ఞప్తిని త్రోసిరాజనడానికి చాంగ్ ముతా నిర్ణయించుకొన్నదట. చైనా అమెరికా వారిని తమ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగించాలనికూడా కోరకారట. క్విమోయ్‌దీవుల్ని దిగ్బంధనం చేయడంలో చైనా కంగా చైనావారు ఓడిపోయారని వారి అభిప్రాయంగావుంది. చైనా తీసుకొన్న నిర్ణయంపట్టి "ప్రచారమంటూ" చాంగ్ పైనిక ప్రతినిధి ఒకరు ఆరోపించాడు.

'తాడో పేడో తేల్చుకోవాలి'

అమెరికా ప్రబుద్ధుని సలహా

న్యూయార్క్, అక్టోబరు 5

కొమింటాంగ్‌వారు క్విమోయ్‌పై ఆధిపత్యాన్ని సాధించనన్నా సాధించాలి లేదా తైవాన్‌ను ఒదులుకోవడమైనా జరగాలి. కాస్తోడో కేలనికి సమస్యను విడువరాదని అమెరికా నౌకాశాఖాధిపతి అడ్మిరల్ ఆర్లీబర్క్ కీలుబొమ్మ చాంగ్‌కు సలహా యిచ్చాడు. నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ఈ విషయాలు తెలియవచ్చాయి.

చైనాలో జరిపే సంప్రదింపుల విషయంలో, అమెరికా ప్రభుత్వం "చాలా చాలా జాగ్రత్త"గా వ్యవహరించాలని ఈయన సలహా యిచ్చాడు.

నగరాభివృద్ధికి సూచనలు

విజయవాడలో గోష్ఠి

విజయవాడ, అక్టోబరు 7

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొనవలసిన సమస్యలపై వారి హక్కులు వెలాయిస్తున్నట్లే స్థానిక స్వపరిపాలనా సంస్థలుకూడా వాటి సమస్యల పరిష్కారంపై హక్కులు కల్గివున్నప్పుడే పట్టణాల అభివృద్ధి చక్కగా జరగగలదని డాక్టరు టి. వి.ఎస్. చలపతిరావుగారు విజయవాడ పట్టణ పత్రికా సంపాదకుల సంఘంవారు ఏర్పాటుచేసిన 'పట్టణాభివృద్ధి పౌరసమస్యలు' అనే విషయంపై జరిపిన శ్వేతీకు గోష్ఠిలో నిన్న సాయంత్రం మాట్లాడుతూ అన్నారు.

ఎన్నికైన పురపాలకసంఘాలకు, అధ్యక్షులకు పట్టణనిర్మాణం, అభివృద్ధి విషయాలలో యెక్కువ అధికారాలు వుండాలనీ, ప్రతి విషయంలోనూ కమీషన్లు జోక్యం కూడదనీ ఆయన అన్నారు. తను పురపాలకసంఘాధ్యక్షుడుగా వున్నప్పటి అనుభవాలు కొన్ని ఆయన ఈ సభలో వివరించారు. ముఖ్యంగా ఇళ్లను ఆమోదింపబడకుండానే, ఇండ్లనునిర్మించి రోడ్లు కాలవలనటంవల్లనే నూర్యారావుపేట సత్యనారాయణపురంలాంటి ప్రాంతాలలో వానవస్తే విపరీతంగా నీరు నిలుస్తున్నదని ఆయన అన్నారు. ప్రస్తుతం అమలుజరుగుతున్న భూగర్భ మురుగునీటి పారుదల పథకంలో అడుగున ఇసుక వెయ్యకుండానే గొట్టాలు వేయబడడం అంత శ్రేయస్కరం కాదని ఆయన విమర్శించారు.

పట్టణాభివృద్ధికి సంబంధించిన ఈ విషయాలపై గోష్ఠి జరిపి వివిధ అధికారులు, అనధికారుల అభిప్రాయాలు సేకరించి తమ సూచనల ద్వారా పట్టణాభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

చర్చలలో శ్రీ తూములూరి లక్ష్మీనారాయణ, లోకాల చిరంజీవి, వీరమాచనేని రామకోటయ్య ప్రముఖులు ప్రసంగించారు.

ఈ సందర్భంలో దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షులు శ్రీ వైరామ బ్రహ్మంగారు విజయవాడ పట్టణాభివృద్ధికి తమ సూచనలుచేస్తూ మంచి వ్యాసం వ్రాసినవారికి రజతపాత్రను బహూకరించగలమని ప్రకటించారు. వ్యాసాలు సమర్పించవలసిందిగా ఆయనకు పంపాలి. దీనికి అందుకుగాను సభ్యులకల్పనా మూర్తుల సంఘం ఏర్పాటైంది.

చాంగ్ ముతాకు అమెరికా అణు రాకెట్

తైపె, అక్టోబరు 7

అణ్వాయుధాలను ప్రయోగించగల 'హాక్కులిస్' రాకెట్‌ని అమెరికా ప్రభుత్వం తైవాన్‌కు చేరవేసింది. తైవాన్‌లోని నగరాలు, సైనిక స్థావరాల రక్షణకోసం మాత్రమే వీటిని పంపారని అమెరికావారి ప్రచారం. ఇలాంటి రాకెట్ ఒకటి ఈవేళే తైపె చేరింది.

రోజురోజుకూ పెరుగుతున్న ధరలకు నిరసనోద్యమం కర్ణాటకరాష్ట్రంలో ఒక తీర్మానం చేసింది.



పాలకొండ తాలూకా వెంకటవతిరాజుపేట వాస్తవ్యుడు

శ్రీయుండుపరిపినాయుడుగారు

105 సంవత్సరములు జీవితం గడిపి 20-9-58 తేదీ పద్యాహ్నం 2 గంటలకు స్వర్గస్థులైనారు.

వారి ఆత్మకు శాంతి కలుగుగాక!

WANTED

Wanted expert agents for 65 quick selling novelties including pad-locks, name plates, badges on decent commission. Illustrated catalogue and order book free. Apply in English:

Jayant Products Co.,
ALIGARH—7

Carpets & Bedsheets

Always buy our renowned Carpets and quality Bedsheets through our agents and enjoy comforts throughout. Apply for agency to:

BALAN TEXTILES,
Jambai P. O., Via BHAVANI, (S. I.)



ప్రెసిడెంటు
ఫౌంటెన్ కలము

ఉత్సవ కాలములో ఉత్తమమైనవి

అన్ని ముఖ్య జోళ్ల షాపులలోను లభించును

విళంబినామ సంవత్సర

చాంద్రమాన భాద్రపదమాసం

బహుళ దశమి మ. 12 - 0

ఆశ్లేష తె. 5 - 38

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి;
ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ - 3.